UTF

# ఐక్య ఉపాధ్యాయ

పంపుటి 4 ★ సంచిక 10 ★ అక్టోబరు 1978




పిల్లికి చెలగాటం, ఎలక్కి ప్రాణ సంకటంలా
పసివాళ్ళపై సాగుతున్నది మళ్ళీ ప్రయోగ పరంపర !

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY ....

# సంపాదక లేఖలు

## హిందీ పండితుల అదనపు అర్హతలు

జూనియర్ హిందీ పండితుల అర్హతలు విశారద, ట్రయినింగు. సీనియర్ హిందీ పండితుల అర్హతలు ప్రవీణ, ప్రచారక ట్రయినింగు.

యూనివర్శిటీ వారు హిందీ ప్రచారసభవారి 'ప్రవీణ'ను బి. ఏ. తో సమానముగను, అలహాబాద్ విశ్వవిద్యాలయం వారి 'సాహిత్య రత్న'ను 'యం. ఏ.' తో సమానముగను అంగీకరించి యున్నారు.

జి. ఓ. యం యస్. నెం. 928 (విద్య) తేదీ 13-9-1977 ప్రకారం అదనపు విద్యార్హతలకు అదనపు ఇంక్రిమెంటు మంజూరు కావలసియున్నది. కాన జూనియర్, సీనియర్ హిందీ పండితులుగా పనిచేయుచున్న వారికి పై గుర్తింపు ప్రకారం ప్రవీణ, ప్రచారక్, సాహిత్య రత్న మొ॥ అదనపు అర్హతలుగల వారికి అదనపు యింక్రిమెంట్లు ఇవ్వవలసినదిగా ప్రభుత్వం వారిని కోరుచున్నాను.

—యం. హనుమంతరావు, తెనాలి.

## అదనపు ఇంక్రిమెంట్ల విషయంలో వివక్ష

నేను జడ్.పి హైస్కూలులో 4సం॥ల నుండి పి.యి.టి గా పని చేస్తున్నాను. సర్వీసులో ప్రవేశించినప్పటికీ పి.యి టి.కి కావలసిన డిప్లమాతోపాటు బి.ఏ కూడా పాసైయున్నాను. ఆ అదనపు అర్హతవలన నాకు జి. ఓ. నెం. 9-8 ప్రకారము అదనపు ఇంక్రిమెంటు రావలసియున్నది. కాని ఆ సౌకర్యము పి. యి టి. లకు వర్తింపదని అధికారులనుచున్నారు. కాన యీ వివక్షను పోగొట్టి అందరితోపాటు మాబోటివారికిగూడ ఆ సౌకర్యము కల్గింపగోరుచున్నాను.

—యం. రాఘవరెడ్డి, సిద్ధనకొండూరు, నెల్లూరుజిల్లా.

## ఒకరికొక రూలూ.... మరొకరికి మరొక రూలా?

వరంగల్ జిల్లా పరిషత్‌లో సీనియర్ హిందీ పండితుల అర్హతలుండియు సుమారు 20మంది గ్రేడ్ II పండిట్ పోస్టులలో పని చేస్తున్నారు. ఈమధ్య కొన్ని గ్రేడ్ I పోస్టులు శాంక్షన్‌కాగా వాటిని భర్తీచేయుటలో యాజమాన్యమువారు సీనియారిటీననుసరించి యి.జి.బి టి. లేక ఏదైన పండిట్స్ ట్రైనింగ్ పొంది, హిందీ విద్వాన్ లేక దానికి సమాన విద్యార్హతగల గ్రేడ్ II భాషా పండితులకు ప్రమోషన్లు ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

కాని ఒక యి జి.బి.టి. మరియు యస్ జి.బి.టి. టీచర్ బి. ఏ. లేక బి. కాం. లేక బి. యస్. సి. డిగ్రీ సంపాదించుకొన్న యెడల అదివరకొక ట్రయినింగు ఉన్నను తప్పనిసరిగా బి. యిడి. ట్రయినింగ్ ఉన్ననే ప్రమోషన్‌కు అర్హులని యాజమాన్యమువారు చెప్పుచున్నారు.

పై సూత్రం ప్రకారం బి.యిడి కి సమాన ప్రతిపత్తిగల సీనియర్ హిందీ పండిట్ ట్రయినింగ్ పొందినవారే ప్రమోషన్‌కు అర్హులు. కాని యి జి.బి టి, యస్.జి బి యినింగులుకూడ

# పాఠకుల అభిప్రాయాలు

కళ్ళు కాయలు గాసేట్టు చూస్తున్నా
నెల చివరదప్ప అందటంలేదు పత్రిక !
మొదటి వారంలో అందిస్తేదప్ప
తీరదు మా మనసుల్లోని కోరిక !

—డి. సుబ్బారావు, సింగరాయకొండ.

సెప్టెంబరు కార్టూన్ మమ్మల్ని ఎంతో ఆకర్షించింది. 'మనం - మన ఆరోగ్యం' శీర్షిక లేనందున ఏదో వెలితిగా ఉంది. పత్రిక 15లోగా అందేట్టు చూడండి.

—సి. దక్షిణామూర్తి, రంగపూర్.

కార్టూన్‌లో పసివాళ్ళపై ప్రయోగిస్తున్న విధానాన్ని వ్యంగ్య రూపంలో చిత్రించారు. చాలా బాగుంది. సంఘ దుస్థితి గూర్చిన శాంతి-అశాంతి, మన 'జీ(వి)తాలు' గేయాలు చిత్రీకరించిన రీతి శ్లాఘనీయం.

—ఎన్. చక్రపాణి, కల్వకుర్తి.

వ్యంగ్య చిత్రం, సంపాదకీయం సమాజానికి కనువిప్పు కలిగించేవిగాఉన్నాయి. శాంతి-అశాంతి గేయం పత్రికకు హైలెట్‌గా ఉంది ప్రతినెల అభినవ నీతిచంద్రిక, నియమ నిబంధనలు తప్పక వచ్చేట్టు చూడండి.

—ఎస్. విష్ణుమూర్తి, ఎల్లికల్లు.

---

ప్రమోషన్‌కు అర్హతలుగ భావింపబడినపుడు, ఆ అర్హతలుగల గ్రాడ్యుయేట్లుగూడ ప్రమోషన్లకు అర్హులుగదా! కాన ప్రభుత్వం వారు యీ పరిస్థితి గమనించి అందరికి సమాన న్యాయం కల్గింపగోరుచున్నాను.

—కె. భగవాన్‌దాస్, మానుకోట.

## హైస్కూళ్ళలో పనిచేయుచున్న లైబ్రేరియన్లకు జరుగుతున్న అన్యాయం

నేను 1971 సంవత్సరమునుండి గుంటూరు జిల్లాపరిషత్ స్కూళ్ళలో లైబ్రేరియన్‌గా పని చేయుచున్నాను. పరిషత్‌స్కూళ్ళలో లైబ్రేరియన్ మరియు లైబ్రరీ అటెండర్ పోస్టులు విడివిడిగా కలవు. పెద్ద హైస్కూళ్ళలో అనేక గురుతరమైన బాధ్యతలను నిర్వహించుచూ లైబ్రేరియన్స్, అటెండర్ స్కేలులో ఉంచబడినాడు. డి. ఎ మెర్జెడ్ స్కేలులో లైబ్రేరియన్స్, లైబ్రరీ అటెండర్స్ అటెండర్స్, లేబ్ అటెండర్స్ ఒకే స్కేలులో చేర్చబడిరి. ఇది చాల అన్యాయం.

హెచ్చు అర్హతలుకలిగి, ఎంతో బాధ్యతాయుతమైనకార్యము నిర్వహించుచున్న లైబ్రేరియన్‌లకు హెచ్చు టైం స్కేల్ ఇవ్వవలయునని అనేక విజ్ఞప్తులు ప్రభుత్వమువారికి చేసికొనియున్నాము. కాని ఫలితము శూన్యము. 'పేరివిజన్'లోనైనా లైబ్రేరియన్స్‌కు ప్రత్యేక స్కేలు నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను.

—సి.హెచ్. పుల్లారావు. లైబ్రేరియన్,
జడ్. పి. హైస్కూలు, కొల్లిపర.

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly ,, 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2
520002

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి

సంపుటి 4 అక్టోబరు 1978 సంచిక 10

## సంపాదకీయం

## వయోజన విద్యా ప్రచారం

"ప్రపంచంలో ప్రతి ముగ్గురు వయోజనులలో ఒకరికి చదువను, వ్రాయను రాదు.

మొత్తం జనాభా 350 కోట్లలో 80 కోట్ల మంది నిరక్షర కుక్షులు.

అందులో సగంమందికిపైగా దాదాపు 43 కోట్లమంది భారత దేశంలోనే వున్నారు."

—ఇది మా అంచనాగాదు. ఐక్యరాజ్య సమితి అంచనా!

స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలు దాటినా మన దేశంలో అక్షరాస్యుల శాతం మూడు పదులకు మించలేదు. అది ఆంధ్ర ప్రదేశ్‌లో మరీ అధ్వాన్నంగా 24.6 శాతంగా ఉంది.

అలాగే 6-11 యేండ్ల బడి యీడుగల పిల్లలందరినీ పదేళ్ళ వ్యవధిలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించాలన్న రాజ్యాంగ ఆదేశకసూత్రం కాగితాల మీదనే నిలిచిపోయింది.

ఈ స్థితిలో మనకంటె యెంతో వెనక స్వాతంత్ర్యం సాధించుకొన్న చైనా, వియత్నాం, క్యూబా మొదలైన సాటిదేశాలు యుద్ధ ప్రాతిపదికపై నిరక్షరాస్యత నిర్మూలించి అభ్యుదయ పథంలో అప్రతిహతంగా పురోగమిస్తున్నాయి.

కోట్లాది జనాన్ని నిరక్షరాస్యులుగా ఉంచి, పాలనా విషయాలు అమలులోకి వచ్చే చట్టాలు గ్రహించలేని స్థితిలో, వారి అజ్ఞానాన్ని ఆధారం చేసుకొని యేలుబడి సాగిస్తూ స్వేచ్ఛ సమానత్వం, సర్వతోముఖ వికాసాల గురించి చెప్పుకోవటం వట్టి వాగాడంబరం తప్ప మరేమీగాదు.

లోగడ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయోజన విద్యావ్యాప్తికి కొన్ని పథకాలంటూ ప్రచారంచేసుకొన్నా. అవి ఎందుకూ పనికిరాక కాగితాలమీదనే నిల్చిపోయాయి. ప్రస్తుత కేంద్రప్రభుత్వం వయోజన విద్యావ్యాప్తికి పూనుకొంటామని మళ్ళీ ఓ బృహత్తర పథకం ప్రకటించింది. 1983-84 నాటికి దేశంలోని నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యుల్ని చేయాలనే సంకల్పంవెల్లడించింది. అందుకు అంచనావేసిన 600 కోట్ల రూపాయలలో భాగంగా ప్రస్తుత ప్రణాళికా కాలంలో 200 కోట్ల రూపాయలు కేటాయించి రాష్ట్రాలకు కొంత సహాయపడటానికి నిర్ణయించింది. దాని ప్రకారం అక్టోబరు 2 న పలుచోట్ల వయోజన విద్యాప్రచారానికి ప్రారంభోత్సవాలు జరిగాయి.

అయితే యీ పథకాలు సరిగ్గా అమలులోకి రావాలంటే ప్రస్తుత సాంఘిక ఆర్థిక పరిస్థితుల్లో మౌలికమార్పులు తేవాల్సి వుంది. మన దేశంలోని నిరక్షరాస్యుల్లో ఎక్కువభాగం గ్రామీణులు. మళ్ళీ అందులో పెద్దశాతం మహిళల్లోనూ, బడుగువర్గాల వారిలోనూ ఉన్నారు వారికి రెక్కాడితేగాని డొక్కాడదు. పసివాళ్ళ సంపాదన కూడా కుటుంబం గడవటానికి వారికవసరమవుతున్నది. ఈ దుస్థితిని సంస్కరించకుండా ఎంత బృహత్పథకం వేసినా అది నిష్ఫలమే అవుతుంది.

అట్టి మౌలిక సాంఘిక ఆర్థిక సంస్కరణలు అమలు జరగాలని ఆందోళన చేస్తూనే వయోజన విద్యావ్యాప్తికి స్వచ్ఛందంగా సహకరించాలని హైదరాబాద్‌లో సెప్టెంబరు 8, 9 తేదీల్లో జరిగిన యు. టి. యఫ్. నూతన రాష్ట్రకౌన్సిల్ ఉపాధ్యాయ వర్గానికి పిలుపిచ్చింది.

చీకటినితిడుతూ కూర్చోవటంగాదు మనపని....చిరుదీపాలు వెలిగించటం! సగంజాతి అవిద్య, అజ్ఞానాలలో మునిగివుంటే, మనం పట్టనట్లు కూర్చోవటం సరయినదిగాదు. నిరక్షరాస్యుల శ్రమశక్తిని అనుభవిస్తూ, వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దక పోవటం సమాజంపట్ల మన కర్తవ్యాన్ని నెరవేర్చినట్లుగాదు.

— ఈ దృక్పథంతో ఇచ్చిన పిలుపది. కర్తవ్య నిష్ఠ పురికొల్పే ప్రబోధమది.

గ్రామాలలో కొద్దో గొప్పో చదువుకున్నవారు ఉపాధ్యాయులు. వారు సేవాభావంతో ముందుకువచ్చి మారుమూలలగూడ వయోజన విద్యా ప్రచారానికి పూనుకోవాలి. రాత్రి పాఠశాలలద్వారా గ్రంథాలయాల స్థాపనద్వారా ప్రజల్ని విజ్ఞానవంతుల్ని చేసే కార్యక్రమాలకు నడుంగట్టాలి. జాతి యేమేరకు చైతన్యవంతమవుతుందో ఆమేరకు సాంఘిక ఆర్థిక సంస్కరణలూ, తద్వారా దేశాభివృద్ధి సాధింపగలం.

కాన విద్యావంతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందుకు వచ్చి నిరక్షరాస్యులైన వయోజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దే తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పెంపు

## కనీస వేతనం రు. 130 నుండి రు. 250 కి హెచ్చింపు

మూడవ వేతన సంఘం సిఫార్సుల ననుసరించి తమిళనాడు ప్రభుత్వం స్థానికసంస్థల ఉద్యోగులతోసహా 7 లక్షల 50 వేలమంది ఉద్యోగుల వేతన పునర్వ్యవస్థీ కరణను సెప్టెంబరు 22న ప్రకటించింది.

నూతన వేతనాలు 78 ఏప్రిల్ నుండి అమలులోకి వస్తాయి.

ఈ పెంపుదలవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుత సంవత్సరంలో రు 37 కోట్లు, ఆ తర్వాత 5 సంవత్సరాలలో సాలుకు రు. 87 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది.

ఈ నూతన స్కేళ్ళు ధరల సూచిక 320 పాయింట్లు ప్రాతిపదికగా నిర్ణయించారు. ప్రతి 8 పాయింట్ల పెరుగుదలకూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కరువుభత్యం ఇస్తారు.

### ముఖ్యాంశాలు

యీ నూతన వేతన పునర్ వ్యవస్థీకరణవలన కనీస వేతనం రు. 130 నుండి రు 250కి పెరుగుతుంది. గరిష్టవేతనం రు. 2500గా ఉంటుంది. 1:10 గా ఉన్న కనిష్ట గరిష్ట వేతనాల దామాషా, ఉన్నతోద్యోగుల వేతనాల నుండి ఆదాయపు పన్ను మినహాయించినపుడు 1:8 కి తగ్గుతుంది. ఈ దామాషా దేశంలో కెల్లా తక్కువ.

క్రమబద్ధతను సాధించే నిమిత్తం వేతనస్కేళ్ళ సంఖ్యను 78 నుండి 20కి తగ్గించారు. కష్టమైన పనికి, సామర్థ్యానికి గుర్తింపు యివ్వటం జరుగుతుంది.

10 సం.లకు మించిన సర్వీసుగల అందరు ఉద్యోగులకు (నాల్గవ తరగతి వారికిగూడా) ఖాళీలతో నిమిత్తంలేకుండా సెలక్షన్ గ్రేడ్ పోస్టుకు, మరి 10 సం.లు పూర్తి చేసినవారు స్పెషల్ గ్రేడ్ పోస్టులకు ప్రమోషన్ లభిస్తుంది. అంటే ప్రతివారు తమ సర్వీసులో రెండుసార్లు ప్రమోట్ చేయబడతారు.

10 సం లకు మించి సర్వీసుండి ప్రమోషన్ లభించని ఉద్యోగులకు వారి వేతనం రు. 1500 స్థాయికి చేరేదాకా డబుల్ ఇంక్రిమెంట్లు ఇవ్వటం జరుగుతుంది.

నూతన వేతనాలవల్ల ఉద్యోగులకు లభించే నికరలాభం రు. 20ల నుండి రు. 120 దాకా ఉంటుంది.

పెన్షన్ 5 శాతం పెరుగుతుంది ఈ పెంపుదల 10 లకు తగ్గకుండా రు. 25 లకు మించకుండా ఉంటుంది.

ప్రభుత్వ భవనాలలో ఉండేవారికి వారి జీతంలో ఇదివరకు వలె 10 శాతంగాక 5 శాతం మాత్రమే అద్దెక్రింద మినహాయిస్తారు.

నిబంధనలకు విరుద్ధంగా కొన్ని తరగతుల ఉద్యోగులకు ప్రత్యేక వేతనాలను ఇవ్వటాన్ని రద్దు చేయాలన్న విషయాన్ని ప్రభుత్వం సూత్ర ప్రాయంగా అంగీకరించింది. అయితే వారికి ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక వేతనాన్ని యిచ్చే పద్ధతిని దశలవారిగా 4 సం॥ లలో ఉపసంహరిస్తారు.

మద్రాసు నగరానికి 38 కిలోమీటర్లలోపు కాపురమున్నవారికి ఇంటి అద్దె అలవెన్సు రు. 45 నుండి రు. 350 వరకు ఇస్తారు. ఇతర ముఖ్య పట్టణాలలో మునిసిపాలిటీ లన్నిటికి తరతమ భేదాలలో 16 కిలోమీటర్లలోపు ఉన్నవారికిగూడ అద్దె అలవెన్సు చెల్లిస్తారు.

---

## చెన్నుపాటి భవననిధికి – విరివిగా విరాళాలివ్వండి

# లక్షరూపాయల భవన నిధికి

## యు. టి. యఫ్. పిలుపు

మన చిరకాల వాంఛ – నెరవేరే తరుణం ఆసన్నమైంది. చెన్నుపాటి భవనం డిశంబరు 9 కి ఏర్పడనున్నది. భవనానికి అగ్రిమెంటు పూర్తయింది. రిజిష్ట్రేషన్ జరగాలి. అందుకే యు టి.యఫ్. లక్ష రూపాయల నిధికి పిలుపిచ్చింది అందరం పిలుపు అందుకుందాం చెన్నుపాటిభవనం నిర్మిద్దాం.

ప్రతి ఉపాధ్యాయుడు 5 రూపాయలు తగ్గకుండా యివ్వాలని, శక్తిగలవారు రు. 58/- రు. 116/- ఇవ్వాలని, ఖాన్యాభర్తలయిన ఉపాధ్యాయులు ఒకనెల జీతం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బాధితోపాధ్యాయుల సంక్షేమానికి తన సమస్తం అర్పించిన చెన్నుపాటి స్మారకచిహ్నంగా భవన నిర్మాణానికి మనం ఎంతచేసినా తీరదు.

విరాళాలు యం. ఓ. ద్వారా అయితే ప్రధాన కార్యదర్శి, యు. టి. యఫ్., అకులవారివీధి విజయవాడ–520 002 డ్రాప్టు ద్వారా అయిన "A.P.U.T.F. CHENNUPATI BUILDING FUND" పేర క్రాసుచేసి పంపించండి.

ఉద్యమాభివందనములతో

యు.టి.యఫ్.

---

# కథలు గేయాలు

## దీపావళి

— వసంత, వరద

నరకుడు చావలేదు
అతని ఆగడాలు ఆగలేదు.
ఢిల్లీలో చెలరేగిన అల్లర్లు ఖూనీలు
జాతి కీర్తిని మంటగలుపు మత కలహాలు
అనాగరిక వ్యవస్థను సూచించే దోపిడీలు, లాఠీదెబ్బలు
కావా ఇవి నరకాసురుని కిరాతకాలు ?
నిజానికని అతని ప్రతిరూపాలు
కుల మత భేదాలు వధించి
కుటిల రాజకీయాలు కృశించి
పేద, ధనిక భేదాలు తొలగించి
ఈర్ష్యా ద్వేషాలు త్రుంచి
సమతా మమతలు పంచి
సర్వత్రా శాంతి, కాంతి వ్యాపించిననాడు
సంతోషిస్తుంది. సర్వమానవాళి
నిజానికి, అదియే దీపావళి

## సన్మానం

శ్రీ ఆర్. వి. ప్రభాకరరావు, నోముల, నల్గొండజిల్లా.

అది 'సెప్టెంబరు 5'
ఆరోజు గురుపూజోత్సవ దినం
తెచ్చిపెట్టుకొన్న తద్దినం.
— ఈ సన్మానాలు కొత్తగాదు గురువులకు
కాపీలుకొట్టనివ్వకుంటే
విద్యార్థులూ జరిపారు సన్మానాలు
వీపున విదిలించిన సిరామరకల్తో.
నాకేమని ఊరుకుంటే
అధికారులూ సన్మానించారు
సంజాయిషీల శరపరంపరలతో.
టార్గెట్ పూరించలేదని
ఇయర్ ప్లానులూ, లెసన్ ప్లానులూ
కవిలకట్టలు పూర్తిచేయలేదని
గురుపూజా టిక్కెట్లు అమ్మలేదని
కోరిన మామూళ్ళు ఇవ్వలేదని
— అడుగడుగునా సన్మానాలే !
ఇప్పటికే కడుపునిండితే
ఇంకెందుకు బాబూ సన్మానాలు ?

సీరియల్-7

# అభినవ నీతిచంద్రిక

(బ్రెయిన్‌వాష్)

—మైనేని వెంకటరత్నం

"రిట్రెంచ్‌మెంట్ !"
దోపిడీ వ్యవస్థ ప్రసవించిన వికృత ఫలం !
దాన్ని సంఘటిత శక్తితో ఎదుర్కోవాలి !
బ్రతుకులు గాలిలో దీపాలు గాకుండా కాపాడుకోవటానికి అదొక్కటే మార్గం !
— విష్ణుశర్మ అధ్వర్యంలో రిట్రెంచ్‌మెంట్‌కు గురయిన టీచర్లకు అండగా పట్టణంలోని అన్ని ప్రజా సంఘాలతో పోరాట కమిటీ ఏర్పడింది అన్యాయాన్ని ప్రతిఘటించటానికి.
మంటరివాళ్ళమనుకున్న టీచర్లకు దానితో ఎక్కడలేని బలం వచ్చింది. ఆత్మవిశ్వాసం సమకూడింది.
ఊరేగింపుతో పోరాటం ప్రారంభమయింది.
అఖిలపక్షసభలో అన్నిపక్షాలూ తమతోడ్పాటు ప్రకటించినయ్
అమర్నాడే దాన్ని ప్రతిబింబిస్తూ పట్టణమంతా వాల్‌పోస్టర్లు.
తాలూకా ఆఫీసు ఎదుట సత్యాగ్రహ శిబిరం.
రోజుకో దళం రిలేఫాస్ట్.
సాయంత్రానికల్లా దాన్ని బలపరుస్తూ పలుమూలలనుండి వచ్చిన టీచర్లు....విద్యార్థులు....ఉద్యోగులు....కార్మికులు....కష్టజీవులు.
అగ్ని రాజుకుంది.
'కిష్టయ్య బడి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి !
రిట్రెంచ్‌మెంట్ అరికట్టాలి !
విద్య వ్యాపార సాధనం కారాదు !
—నినాదాలతో రోజూ బడిముందు పికెటింగు.

* * *

'కిష్టయ్య బడి !'
కిష్టయ్య బడంటే ఆ పట్టణంలో చాలామందికి తెలుసు.
డాక్టర్లు....లాయర్లు ....ఉద్యోగులు.... పేరు మోసిన చాలామంది ఆ బళ్ళోనే తమ ప్రాథమికవిద్య పూర్తిచేశారు.
అయితే ఆ కృషి కిష్టయ్య ఒక్కడిదేకాదు.
అక్కడ పనిచేసిన టీచర్ల సమిష్టి కృషి ఫలితమే అది.
సంవత్సరాల తరబడి కష్టించి పనిచేసి .... పెంచి పెద్దజేసిన ఆ టీచర్లకే ఇప్పుడు రిట్రెంచ్‌మెంట్.
దానికి కారణం కిష్టయ్య సుపుత్రుడు.
తండ్రి రిటైర్ కావటంతో పెత్తనానికివచ్చి అపర సంజయ గాంధీలా అధికార దుర్వినియోగం ప్రారంభించాడు.
తనకు చదువు చెప్పినవాళ్ళనే అడుగడుగునా అవమానించ సాగేడు.
అదివరకు ఐదు శాతం కట్.
కిష్టయ్య మీద అభిమానంతో అది సహించారు అప్పుడు టీచర్లు.
ఇప్పుడది ఇబ్బడి ముబ్బడయింది.
ఇరవై శాతానికి చేరుకొంది.

కిష్టయ్య వేసిన డాబా మేడఅయింది....కొడుకు హయాంలో టీచర్లనుండి వసూలుచేసిన సి. డి. సొమ్ము ఖాతాలకు చేర కుండా కరిమింగిన వెలగ పండయింది.

—బ్రతుకులు పొగాలిగా....దాన్ని ఎదిరించారు టీచర్లు.

ఫలితంగా క్రమశిక్షణ చర్యలు.

పిల్లలకు బలవంతపు టి. సి. లు

బడిపాకలు తగలబెట్టించి....ఎకామడేషన్ లేదన్న కుట్ర.

ఆపైన రిట్రెంచ్ మెంట్ నోటీసులు.

దాన్నెదిరిస్తూ ప్రతిఘటన.

మేనేజిమెంటు అక్రమాల్ని బట్టబయలుచేస్తూ ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి పరంపరలు వెళ్ళాయి.

టెలిగ్రాంలు వర్షంగా కురిశాయి.

ఊహు ...ఎవరికీ వినిపించలేదు ఆ గోడు.

అప్పటికి రిలేఫాష్ ప్రారంభించి ఇరవై రోజులు.

పట్టణంలో రోజు రోజుకి ఉద్రిక్తత పెరగసాగింది.

ఆర్. డి. ఓ ను ఘెరావో చేయటంతో అదిఅంతిమ శిఖరానికి చేరుకొన్నది.

అప్పుడు కళ్ళు తెరిచింది ప్రభుత్వం.

విచారణ కమిటీ నియమించి పట్టణానికి పంపింది.

దానితో అవినీతంతా బట్టబయలయింది.

మేనేజిమెంటు దోపిడీ అతినగ్నంగా అందరికి అవగత మయింది.

ఫలితంగా టీచర్లందరికీ పోస్టుల్తోసహా ఇతర పాఠశాలల్లో నియామకానికి ఆర్డర్లు వచ్చినయ్.

జయ జయ ధ్వానాలు చేశారు టీచర్లు ఆ విజయానికి.

ఆ రాత్రి ఆదమరిచి నిద్రపోయారు నిశ్చింతగా.... తమ బ్రతుకు ఓ ఒడ్డుకు చేరుకొన్నందుకు.

కాని యీ వ్యవస్థ అలా ఉండనిస్తుందా?

ఆ మరునాడే ఓ పిడుగుపాటు!

ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లకు స్టేతెచ్చాడు మేనేజరు.... హైకోర్టునుండి.

న్యాయం... చట్టం!

చట్టం....న్యాయం!

**పశ్చిమ బెంగాల్ వరదభాధితుల నిధి**

**యీ క్రింది అడ్రసుకు పంపండి**

**West Bengal Ceief Minister Relief Fund**

**Writers Building CALUTTA-700001**

—ఒక్క మామూలే.... స్ట్రైకల్.... బ్రతుకుపోరాటం.

"దోపిడీ వ్యవస్థలోఉన్న పీటముళ్ళ విధానమే ఇది. డబ్బుగల వాళ్ళు చట్టానికి అడుగడుగునా అటంకాలు కల్పిస్తారు. చట్టం.... న్యాయం వాటిల్లోఉన్న అవకాశాలన్నింటినీ వినియోగించుకొంటారు. అది సరిగావాలంటే వజ్రాఘాతాలు కావాలి. పీడితతాడిత విప్లవాగ్ని ఒక్కటే ఆ దుస్థితిని దారిలో పెట్టగలదు ఆ లోటుపాట్లను మార్చి మసిచేసి సరియైనన్యాయం కల్గించగలదు దానికే యీపోరాటాలు.... ఉద్యమాలు!" అంటూ ఆ విషాద కథకు మంగళవాక్యం పలికి అందరినీ ఉత్తేజపరచి తిరిగి పోరాటోన్ముఖుల్ని చేశారు విష్ణుశర్మ.... ఆ సాయంత్రం సభలో.

# ఆదర్శపాఠశాల!

శ్రీ వై. దుర్గాప్రసాద్, గార్లమడుగు

పాపలు....బాబులు రండర్రా
ఆదర్శ పాఠాల్ వినండర్రా
పలకలు బలపాల్ తేవద్దు
పుస్తకాల్ పెట్టెళ్ళసలే వద్దు
ఓం... హ్రీం అంటే ఊకొండయ్!
హుష్....కాకి అంటే ఎగిరిపోతయ్!
ఎదుగా బావరబండీ మీకు?
బాబాగారే ఉన్నారన్నిటికీ!
పద్మాసనంవేసి కూర్చోండి
ముక్కూ... కళ్ళూ, మూసుకోండి!
ఓంకారం జపించండి!
నిర్యాణమార్గం నేర్వండి!


దీపావళి శుభాకాంక్షలతో




మీ కేశ సంపదకు రెండుసార్లు శుద్ధి చేయబడిన స్వచ్ఛమైన

మా 'సీతా' బ్రాండ్ కొబ్బరినూనెనువాడండి

జుత్తును పొడవుగా, ఒత్తుగా, నల్లగా మరియు నిగనిగ లాడునట్లు పెంచుటకు ఎంతో సహాయపడుతుంది.

'సీతా' బ్రాండ్ కొబ్బరినూనె 15.5Kg, 1Kg 500 గ్రా 200 గ్రాములు ప్యాకింగులలో దొరకును.

ఫోన్స్: ఆఫీసు 72
రెసిడెన్సు 50

తయారు చేయువారు :

చల్లమాంబ కోకోనట్ ప్రొడక్ట్సు,
నాగుల్లంక - 533249 (ఆంధ్రప్రదేశ్)




## సెలక్షన్ గ్రేడ్ ఉత్తర్వులు – ఉత్పన్నమైన సమస్యలు

**శ్రీ డి. రామిరెడ్డి,** కార్యదర్శి, యు టి. యఫ్.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎంతో కాలంనుండి ఉన్న సెలక్షన్ గ్రేడ్ సౌకర్యం ప్రభుత్వేతర ఉపాధ్యాయులకు 1973 లో కల్పింపబడింది. అప్పటికి ఉన్న 10,264 బి యి డి పోస్టులలో 1/3 వంతు అనగా 3421 పోస్టులు సెలక్షన్ గ్రేడ్ పోస్టులుగా మార్చి వాటిని 1-4-74 నుండి 1-4-78 లోపల ఏడాదికి 500 పోస్టులు చొప్పున మంజూరుచేస్తూ జి. ఓ. యం. యస్. నెం. 968 (విద్యాశాఖ) తేదీ 8-10-73 విడుదలయింది.

అలాగే అప్పటికున్న 56, 525 సెకండరీ గ్రేడ్ పోస్టులలో 25 శాతం అనగా 14,156 పోస్టులు సెలక్షన్ గ్రేడ్ పోస్టులుగా మంజూరుచేసి, సంవత్సరానికి 2831 చొప్పున 1-4-74 నుండి 1-4-78 లోపుగా పూర్తి చేయాలని ఆదేశిస్తూ జి. ఓ. యం. యస్. నెం. 1196 (విద్యాశాఖ) తేదీ 30-11-73 జారీ అయింది.

ఈ రెండు ఉత్తర్వులలోనూ రెండు విరుద్ధాంశాలున్నవి.

1. బి.యిడి. టీచర్లను 1/3 వంతు, సెకండరీ గ్రేడ్లకు 1/4 వంతు ఇవ్వబడ్డాయి.

2. సెకండరీ గ్రేడ్లకు 98-200 స్కేలులో మేగ్జిమంచేరితేనే సెలక్షన్‌గ్రేడుకు అర్హులని చెప్పేరు. బి.యిడి.లకు ఆ షరతు లేదు.

అయితే పేఫిక్సేషన్‌లో మాత్రం బి యిడి.లకు యఫ్. ఆర్. 22 ఎ(2) ప్రకారం జీతం ఫిక్స్‌చేయమని చెప్పారు. సెకండరీ గ్రేడ్లను అలాగాకుండా పైస్టేజీ ఇమ్మన్నారు. అనగా యఫ్ ఆర్. 22 ఎ(1) ప్రకారమని భావం. అందువలన 200-240 స్కేలులో రు. 210/- లలో ఫిక్స్ చేయమన్నారు.

**పేఫిక్సేషన్ నియమాలు :** స్కేలు మారినపుడు రెండు రకాల ఉత్తర్వులున్నవి. "అదనపు బాధ్యతలుగల పోస్టులు" అని నిర్వచిస్తే పేఫిక్సేషన్ యస్. ఆర్. 22 ఎ (1) ప్రకారం నిర్ణయించాలి. "అదనపు బాధ్యతకాదు" అని నిర్వచిస్తే యఫ్ ఆర్. 22 ఎ (2) ప్రకారం నిర్ణయించాలి.

22 ఎ (2) అనగా ప్రస్తుతం ఉద్యోగి తీసుకొను జీతం క్రొత్త స్కేలులో స్టేజిగాకపోతే క్రింది స్టేజీలో నిర్ణయించి తేడా పర్సనల్‌పేగా నిర్ణయిస్తారు. ఉదా : 1-4-74 నాటికి పాతస్కేలయిన 150-10-300 స్కేలులో 300 జీతం తీసుకొనునపుడు సెలక్షన్ గ్రేడ్ స్కేలయిన 230-15-380-20-480 స్కేలులో సెలక్షన్‌గ్రేడ్ మంజూరయిందనుకొందాము. ప్రమోషనయితే, అతనికి రు. 305 గా జీతం నిర్ణయించాలి. కాని పైసూత్రప్రకారం 290+10గా నిర్ణయిస్తారు. అదే 22 ఎ (1) ప్రకారమయితే పైస్టేజీఅయిన రు. 305గా నిర్ణయిస్తారు.

—బి యి డి. టీచర్లకు జరుగుతున్న ఈ అన్యాయం విద్యాశాఖ పుట్టినప్పటినుండి జరుగుతున్నా ఎవరూ పట్టించుకొనలేదు. తొలిసారిగా యు. టి. యఫ్. తరపున 1978 లో ఈ అన్యాయం ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయబడింది.

ఇతర డిపార్ట్‌మెంట్లలో సెలక్షన్ గ్రేడ్లు ప్రమోషన్ పోస్టులుగా నిర్ణయించారు. అనగా వారికి పైస్టేజీలో జీతం ఫిక్స్ అవుతుంది. అలాగే 1974 నూతన జీతాల జి. ఓ. 1146 ఏడవ పేరాలో సెకండరీ గ్రేడ్ సెలక్షన్ గ్రేడ్ పోస్టులు ప్రమోషన్ పోస్టులుగా నిర్వహించబడ్డాయి బి. యిడి లను మాత్రం అలాకాదు. ఒకే విద్యాశాఖలో యీ విచక్షణ తీరని అన్యాయం.

**సమస్యా తోరణం :** అన్ని జిల్లాలకు బి. యిడి లను సెకండరీగ్రేడ్లను 1974 లోనే సెలక్షన్ గ్రేడ్ పోస్టులు మంజూరు అయితే ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, గుంటూరు జిల్లాల వారికి మాత్రం 1976 లో ఆ జి. ఓ. వెలువడింది. ఈ జి. ఓ. వచ్చునాటికి క్రొత్త స్కేళ్ళు వచ్చాయి.

పండితులకు, ఇతర కేటగిరీల వారికి యీ సౌకర్యం వర్తింప జేస్తూ జి.ఓ.యం.యస్. 345 తేదీ 8-3-76న విడుదల అయింది. కాని పోస్టుల మంజూరు డి యస్.సి ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 5076/ఓ 2/76 తేదీ 22-10-77న విడుదలచేశారు. ఈ ప్రొసీడింగ్స్ ఇచ్చునాటికి క్రొత్త స్కేళ్ళలో సెలక్షన్‌గ్రేడ్లు రద్దయినవి గాక 1-4-74 నుండి 1-4-80 వరకు 5 సం॥లలో విడుదల కావలసిన 25 శాతం లేక 33⅓ శాతం పోస్టులన్నీ ఒక బ్యాచీగా వీరికి 1-4-75 నుండి విడుదల చేశారు.

ఈ విధంగా సెకండరీ గ్రేడ్లను బి యిడి లను 5 బ్యాచీలలో 2 బ్యాచీల పోస్టులు విడుదలకాగా పండితులకు తదితరులకు మాత్రం 5 బ్యాచీల పోస్టులు విడుదల అయ్యాయి.

మేనేజిమెంట్లు సరిగా అంకెలుపంపని జిల్లాలో యీ పోస్టులు తగినన్ని విడుదల కాకపోవటం కూడా జరిగింది.

అలాగే తెలంగాణా జిల్లాల్లో పంచాయితీరాజ్, ప్రభుత్వ పాఠశాలలు రెండింటిలోను ప్రభుత్వ ఉపాధ్యాయులున్నారు. వారందరిని లెక్కించి 1/3 లేక 1/4 వంతు సెలక్షన్ గ్రేడు పోస్టులు మంజూరుచేయక ప్రభుత్వపాఠశాలలలోని ఉపాధ్యాయుల్నిమాత్రమే లెక్కించి కొన్నికేడర్లకు సెలక్షన్‌గ్రేడు పోస్టులు విడుదలచేశారు.

ఈవిధంగా పంచాయితీరాజ్‌లో పనిచేయు కొందరు ప్రభుత్వ టీచర్లు అటు ప్రభుత్వ లెక్కలోకిరాక, ఇటు పంచాయితీరాజ్ లెక్కలోకిరాక రెండింటికి చెడటం జరిగింది.

ఇది యిలా ఉండగా పంచాయితీరాజ్ పోస్టుల మంజూరులో వీరిమధ్య దామాషా నిర్ణయించబడనందున ఇప్పుడు తగాదా ఏర్పడింది. సీనియారిటీనిబట్టి ఇద్దరికీకలిపియిస్తే అన్నిపోస్టులూ ప్రభుత్వ టీచర్లకు పోతాయి. లేదా అన్నిపోస్టులూ పంచాయితీరాజ్ వారికిస్తే వీరికి ఉండవు. ఈవిధంగా ప్రభుత్వ అనాలోచిత ఉత్తర్వులవలన క్లిష్టపరిస్థితి ఏర్పడింది. దీన్ని ప్రభుత్వం సముచితశ్రద్ధతో త్వరలో పరిష్కరించవలసి ఉంది.

అలాగే కొన్ని జిల్లాలలో కొన్ని కేటగిరీలకు పోస్టులు మంజూరుకాలేదు. వాటిని త్వరగా విడుదల చేయించుకోవాల్సిఉంది.

**పేఫిక్సేషన్‌లో చిక్కులు :** ఈ సెలక్షన్ గ్రేడ్ పోస్టులు దాదాపు అందరికీ వెనుకటితేదీనుండి అమలు జరిపినందున, అప్పటికే కొత్తస్కేళ్ళలో ఆప్షన్ ఇవ్వటం, పేఫిక్సేషన్ చేయించుకొనటం జరిగినందున ఇపుడు చాలాచిక్కులు వచ్చాయి.

డి ఎ మెర్జర్ స్కేలువచ్చిన తర్వాత సెలక్షన్ గ్రేడ్ వచ్చిన వారు జి. ఓ. యం. యస్. నెం. 84 (ఫైనాన్స్) తేదీ 22-10-75 ప్రకారం సెలక్షన్ గ్రేడ్ వచ్చిన 2 నెలలలోగా తిరిగి ఆప్షన్ కోరుకొనవచ్చు. ఇదేవిషయం మరల విద్యాశాఖ మెమో నెం. 1494-31/76-4 తేదీ 17-5-76 లో కూడా పేర్కొనబడింది. కాన ఒకసారి ఆప్షన్ ఇచ్చినవారు తిరిగి మార్చుకొనరాదు అన్న మామూలు సూత్రం సెలక్షన్ గ్రేడ్ వారికి వర్తించదు.

**ఏతేదీకి ఆప్షన్ ఇచ్చుకోవాలి ?:** ఇది సెకండరీ గ్రేడ్లను, దానికి సమానమైన స్కేలు గలవారికి చిక్కు సమస్యగా పరిణమించింది జి. ఓ లపై వివరణ ఇచ్చుటలో స్పష్టత లేక పోవడమే దానికి ప్రధాన కారణం.

1-4-74 1-4-75 నాటికి రు. 96-200 స్కేలులో మేగ్జిమం చేరితేనే సెలక్షన్ గ్రేడుకు అర్హులు అని జి. ఓ. లో ఉంది. అలా అర్హులైనవారు లేకపోతే ఏమిచేయాలి ? అని ఖమ్మం జిల్లా పరిషత్ వారు అడిగితే ప్రస్తుత 1143 జి ఓ లో 'ఆ షరతులేదు' అన్నారు గాన 'సీనియారిటీ ప్రకారం ఇవ్వవచ్చు' అని వివరించారు.

మొత్తం 1-4-74, 1-4-75 పోస్టులన్నీ ఇప్పుడు సీనియారిటీ ప్రకారం ఇస్తే ఎయిడెడ్, జడ్. పి టీచర్లకు గతంలో ఉన్న వేతనాల వ్యత్యాసాలవల్ల సర్వీసు ఎక్కువగాఉండి, స్కేలు తక్కువగా అయినవారికి కూడ సెలక్షన్ గ్రేడ్ వస్తుంది. అందుచే మొదటి జి. ఓ ప్రకారం మేగ్జిమం చేరిన వారందరికి ముందు ఇచ్చి మిగిలినపోస్టుల్ని సీనియారిటీనిబట్టి సెలక్షన్ గ్రేడ్ ఇవ్వటంజరిగింది.

పాత స్కేలులో 210/ 2 0-240 లో రు. 210 తీసుకొంటే కొత్తస్కేలులో ఎక్కువ జీతం వస్తుంది. కాని ప్రతి ఒక్కరు పాత స్కేలులో రు. 2 0 వచ్చే వరకు ఉండి ఆతర్వాత సెలక్షన్ గ్రేడ్‌ను రావటం లాభసాటిగా ఉంటుంది. అందుచే మనకు ఎదురైన సమస్యల్ని వర్గీకరణచేసి స్పష్టపరుస్తారు.

1 1-4-74 కు గాని, 1-4-75 కుగాని మేగ్జిమం చేరినవారు

2 1-4-74 కు లేక 1-4-75 కు సెలక్షన్ గ్రేడ్ వచ్చి, ఆతర్వాత యింక్రిమెంటు తేదీనాడు మేగ్జిమం చేరినవారు.

3. 1-4-75 న సెలక్షన్ గ్రేడ్ వచ్చి 75, 76 లను కూడ మేగ్జిమంను చేరుటకు వీలులేనివారు.

ఏ తేదీ వరకైనా పాతస్కేలులో ఉండుటకు ప్రతిఒక్కరికి హక్కు ఉంటుందిగాన 1975లో ఇంక్రిమెంటు తేదీవరకు ఎవరైనా పాతస్కేలులో కొనసాగవచ్చు. సెలక్షన్ గ్రేడ్ వచ్చినవారికి ఇంక్రిమెంట్ తేదీ ఎఫ్ ఆర్. 22 ఎ(1) ప్రకారం పే ఫిక్స్ అయ్యే వరకు సెలక్షన్ గ్రేడ్ తేదీయే యింక్రిమెంట్ తేదీ అవుతుంది. యస్.ఆర్. 22 ఎ(2) ప్రకారం పేఫిక్సేషన్ కాబడే వారికి వారి మామూలు ఇంక్రిమెంటు తేదీ లాభసాటిగా ఉంటే అదే ఉంటుంది.

డి.ఎస్ యి. ప్రొసీడింగ్స్ 10500/జి 4/74 తేదీ 17-1-77లో సీనియారిటీని బట్టి సెలక్షన్ గ్రేడ్ ఇవ్వాలని, అందుచే మేగ్జిమమ్ చేరాలనే షరతులేదని, కాన వారికి మొదట 250 - 430 స్కేలులో ఇచ్చిన తర్వాత 290-520 స్కేలులోకి మార్చాలని చెప్పారు.

మళ్ళీ డి. యస్. యి. ప్రొసీడింగ్స్ 10500/జి. 4/72 తో 18-2-77లో పాతస్కేలులో సెలక్షన్ గ్రేడ్ కావాలంటే మేగ్జిమం చేరాలని వివరించారు.

అంటే 1-4-74, 1-4-75 నాడు పాత స్కేలులో సెలక్షన్ గ్రేడ్ కావాలంటే మేగ్జిమం చేరాలి. కొత్త స్కేలులో సెలక్షన్ గ్రేడ్ కావాలంటే మేగ్జిమం చేరాల్సిన అవసరం లేదు కాబట్టి యీ వివరణతో ఒకటి స్పష్టమయింది. సెలక్షన్ గ్రేడ్ ఎప్పుడు వచ్చినా ఆ సెలక్షన్ గ్రేడ్ వచ్చునాటికి మేగ్జిమంకు చేరితేనే పాత స్కేలును గురించి ఆలోచించాలి. లేకపోతే ఆ పని లేదు.

వచ్చిన చిక్కల్లా 1-4-74 1-4-75 న అనగా సెలక్షన్ గ్రేడ్ మంజూరయిననాడు మేగ్జిమం చేరక మధ్యలో సెలక్షన్ గ్రేడ్ వచ్చినవారు ఏ తేదీ ఇంక్రిమెంట్ తేదీగా కోరుకోవాలనేది.

1-4-74, 1-4-75 లలో సెలక్షన్ గ్రేడ్ వచ్చి మేగ్జిమం చేరినవారు ఆ తేదీకి సహజంగా కొత్త స్కేలులోకి వస్తారు. అదే వారి యింక్రిమెంటు తేదీ అవుతుంది. వారు కొత్త స్కేలులో అదే తేదీ ఆప్షన్ కోరుకోవాలి.

ఇక మధ్యలో ఇంక్రిమెంట్ తేదీ వచ్చువారు తమకు సెలక్షన్ గ్రేడ్ వచ్చినతేదీ నుండిగాక యింక్రిమెంట్ తేదీ నుండి అమలుజరుప వలసిందిగా ఆప్షన్ కోరుకోవాలి.

ఉదా : ఒక ఉద్యోగికి 1-4-74 నుండి సెలక్షన్ గ్రేడ్ యిచ్చారనుకొందాం. అతని ఇంక్రిమెంటు తేది 1-11-74. అతనికి 1-4-74 నాటికి అయితే రు. 192 జీతం. 1-11-74 కు అయితే రు. 200 జీతం. అందుచే వీరు 1-4-74 నుండిగాక 1-11-74 నుండి సెలక్షన్ గ్రేడ్ పొందితే లాభం.

(కొందరు అధికార్లు దీనికి ఒప్పుకొనకపోవచ్చు. అప్పుడు మన కార్యకర్తలు ప్రభుత్వానికి అప్పీలు చేయించిగాని, ట్రిబ్యునల్‌లో దావా వేయించిగాని వారికి న్యాయం కలిగేట్టుచూడాలి)

అలాగే 1-4-75 న సెలక్షన్ గ్రేడ్ వచ్చింది. 1-11-75 కు అతనికి రు. 200 అవుతుంది. అతనికి కూడ 1-11-75 అయితేనే లాభముంటుంది,

కాని జి.ఓ. 284 ప్రకారం 13-6-75 నుండి సెలక్షన్ గ్రేడ్ రద్దయింది. గాన, ఆలోపుగానే పాతస్కేళ్ళు వుంటాయి గాన, ఆ తర్వాత దానిని గూర్చి ఆలోచించుటకు వీలులేదు అంటున్నారు. కాన వారి విషయం ప్రత్యేకంగా ప్రభుత్వానికి వ్రాయించాలి.

కాబట్టి 1-4-74, 13-6-75 మధ్య వారి ఇంక్రిమెంట్ తేదీ వుంటే పాతస్కేలులో మేగ్జిమం చేరుతేదీని ఆప్షన్ కోరుకోవాలి.

(వచ్చే నెల పేఫిక్సేషన్)


శ్రీ రామా ఐరన్ స్టోర్స్
పుర్రింక ముత్యాలరావు
తాటిపాక
రాజోలు తాలూకా - తూ॥ గో॥ జిల్లా

# ప్రశ్నోత్తరాలు

శ్రీ యన్. సీతారామాచారి ఉపాధ్యక్షుడు, యు. టి. యఫ్.

**శ్రీ జె. సోమేశ్వరశర్మ, భువనగిరి నల్గొండజిల్లా**

ప్రశ్న : నేను గవర్నమెంటు హైస్కూలులో 1961 సం॥ నుండి గ్రేడు I తెలుగు పండిట్‌గా పనిచేస్తున్నాను. ప్రభుత్వ యాజమాన్యమున పనిచేస్తూన్న నాలాంటి గ్రేడు I భాషా పండితు లకు సెలెక్షను గ్రేడు పోస్టులులేవా ? వివరముగా తెలియ జేయండి.

జవాబు : ఉన్నవి. జి.ఓ.యం.యస్. నెం. 345 ఎడ్యుకేషన్ తేది 18-3-1976 ద్వారా ప్రభుత్వ యాజమాన్యము క్రింద పని చేస్తూన్న గ్రేడు I భాషా పండితులకుగూడ ప్రీరివైజు స్కేలు రు. 150-300 లో తేది 1-4-74 నుండి తేది 1-4-75 ల నుండి అమలులోనికి వచ్చునట్లుగా ప్రీరివైజుడుస్కేలు రు. 230-480 తో నోషనల్ బేసిస్సుమీద ప్రభుత్వం స్పెషల్ కేటగిరి పోస్టులను (సెలెక్షను గ్రేడు) మంజూరు చేసిందిగదా ! ఈ జి.ఓ.ను 1976 ఏప్రిల్ సంచిక 28వ పేజీలో ప్రచురించాం. పరిశీలించండి. అంతే గాక ఈ విషయములో ఆంధ్రప్రదేశ్ స్కూలు ఎడ్యుకేషన్ డైరెక్టరుగారు ఆర్.సి. నెం. 2244/సి 2-4 తేది 28-4-1978 నాటి ప్రొసీడింగ్స్ 2వ పేరాలో జిల్లావిద్యాశాఖాధికారులను గ్రేడుI భాషా పండితులను వెంటనే స్పెషల్ కేటగిరి పోస్టులకు ప్రమోషను యిచ్చి తేది 25-5-78న లేక అంతకుముందుగా ఆర్డర్ల కాపీలతో సహా కాంప్లైన్సు రిపోర్టులు పంపవలసినదిగా ఆదేశించారు. ఈ ప్రొసీడింగ్సును, ఈ సంవత్సర జూలై సంచిక 27 వ పేజీలో ప్రచురించాం. దానినిగూడా పరిశీలించి ప్రమోషను కొరకు ప్రయత్నించండి.

**శ్రీ కె. ఎల్లయ్య, నత్తుపల్లి, ఖమ్మంజిల్లా.**

ప్రశ్న : బి. యిడి. అర్హతగలిగి గ్రేడు II పండిట్ పోస్టు లలో పనిచేస్తూన్నవారి పోస్టులను బి. యిడి. పోస్టులుగా అప్‌గ్రేడు చేయు అవకాశం లేదా ? వివరించండి.

జవాబు : అప్‌గ్రేడుచేయు అవకాశం లేదుగాని, పంచాయితీ రాజ్ క్రింద అట్టి పోస్టులలో పనిచేస్తూన్న వారిని బి.యిడి. పోస్టుల లోనికి జి. ఓ. యం. యస్. నెం 417 పంచాయితీరాజ్- సమితి II తే 1-4-1965 లోని 1 (1) క్రింద "The posts of all types of teachers (including specialist teachers) in secondary schools under the Zilla Parishads excepting the posts of Head-masters and Head-mistresses of such schools shall be filled in by promoting qualified persons from lower ranks (including those working in primary schools under Panchayat Samithis) if they are available and resort the District recrutment only when qualified persons in the lower ranks in the elementary unit are not available" అని యున్న ఆదేశముమేరకు ప్రమోషను చేయబడుటకు అవకాశముంది.

**శ్రీ ఇ. బాలస్వామి, రఘునాథపేట, మహబూబ్‌నగర్ జిల్లా**

ప్రశ్న : మా జిల్లా పరిషత్ అధికారులు తే 1-4-74 నుండి యస్.జి. బి. టి. ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడులో ప్రమోషను యిస్తున్నారు. ఇట్టి అభ్యర్థులకు ప్రీరివైజుడు సెలెక్షన్‌గ్రేడు స్కేలు రు. 200-240 లో మొదట జీత నిర్ణయం చేసి తదుపరి రివైజుడు స్కేలు రూ 290-520 లోనికి మార్చవలెనా ? లేక ఒకేసారి రివైజుడు స్కేలు రూ 290-50 లో జీత నిర్ణయము జరుగవలెనా ? తెలియజేయండి.

జవాబు : ఒకేసారి రివైజుడు స్కేలు రూ 290-520 లో జీతనిర్ణయం చేయబడరాదు ప్రీ రివైజుడు స్కేలు రూ 200-240 లో మొదట జీతనిర్ణయం చేసి, తదుపరి రివైజుడు స్కేలు రూ 290-520 లోనికి మార్చవలెను.

**శ్రీమతి వెంకట రత్నమ్మ, గుంతకల్, అనంతపురంజిల్లా**

ప్రశ్న : నేను బి.యస్.సి, బి. యిడి అర్హతతో తే 1-8-73 నుండి రు. 126/- హైయ్యరు స్టార్టులో, సెకండరీగ్రేడు పోస్టులో పనిచేస్తున్నాను. గవర్నమెంటు మెమోనెం. 614-కె1/76 తే 11.3.76 లోని ఆదేశము మేరకు రివైజుడు సెకండరీగ్రేడు స్కేలులో తే 1-1-74 న రు. 260/ గాజీత నిర్ణయంజేశారు. అంతేగాక తే 1-1-74 నుండి తే 31-7-78 వరకును గల 5 యింక్రిమెంట్ల మంజూరు కాలములో రు. 260/- నుండి రు. 310/- వరకును నోషనల్ పేగా నిర్ణయించారు. అందువలన నేను యీపీరియడులో యెట్టి యింక్రిమెంట్లు లేకుండా ప్రతినెలా కేవలం రు. 260/- జీతమునే నేను పుచ్చుకొనవలసి వస్తున్నది. ఇంక్రిమెంటు మంజూరు సదుపాయము యీ పీరియడు అనంతరము తే 1-8-78 న మాత్రమే యేర్పడును. నాకు అన్యాయము జరిగినది. పై మెమోను రద్దుచేస్తూ యేమైనా క్లారిఫికేషను వచ్చినదా ? తెలియజేయండి.

జవాబు : అటువంటి క్లారిఫికేషను యేదియును రాలేదు. హైయ్యరు క్వాలిఫికేషన్సు కలిగియున్న మిమ్ములను అర్హతగల గ్రేడులో గాకుండా, తక్కువ గ్రేడులో నియమించి ప్రోత్సాహ కరముగా నుండుటకు, హైయ్యరుస్టార్టు ప్రీరివైజుడు స్కేలులో యిచ్చిన ప్రభుత్వం, మూల జి.ఓ.లోని ఆదేశమునకు భిన్నముగా 19 నెలల కాలము గడిచిన తరువాత జి.ఓ.యం.యస్ నెం. 1818 ఎడ్యుకేషన్ తే 4-12-1971 ద్వారా యీ హైయ్యరు స్టార్టుగా యిచ్చిన అదనపుపైకము భవిష్యత్ యింక్రిమెంట్లలో అబ్సార్బుగా వాటిని వివరించడం ఉచితముగా లేదు. మీకు అన్యాయము జరిగిన మాట వాస్తవం. ఐక్య ఉద్యమము ద్వారా యిట్టి అన్యాయాలను తొలగించుకొనవలసి యుంటుంది.

ప్రశ్న : ఇటీవల విడుదలైన జి ఓ.యం.యస్. నెం. 928 ఎడ్యుకేషన్ (కె) తే 13-9-77 మేరకు నాకు అదనపు యింక్రిమెంట్లు వచ్చునా ? ఎన్ని ? వివరముగా తెలియజేయండి.

జవాబు : వచ్చును. "Graduate with B. Ed." అర్హత గల మీకు రెండు అడ్వాన్సు యింక్రిమెంట్లు మంజూరు కాగలవు. ఈ జి. ఓ.లోని VI (ఎ)లోని ఆదేశము మేరకు తే. 1-1-74న మంజూరు చేయబడవలెను. తే. 1-5-76 నుండి ఆర్థిక సదుపాయ మును కలుగజేయ వలెను.

★



# చెన్నుపాటి భవననిధి

| | |
|---|---|
| గత నెల వరకు అందినది | రు. 36,762_60 |
| శ్రీ ఐ. భాగయ్య శాస్త్రిగారిద్వారా సామర్లకోట సమితిశాఖ | 100_00 |
| తూ. గో. జిల్లా శాఖ | 1000_00 |
| ఒక అభిమాని, విజయవాడ | 1000_00 |
| శ్రీ యం. కోటేశ్వరరావు మూవికొండ, కృష్ణాజిల్లా | 10_00 |
| ,, గట్టుపల్లి ఆదిశేషయ్య, నాగమాంబాపురం, నెల్లూరుజిల్లా | 10_00 |
| ,, పి. పుల్లంశెట్టి, వర్తకులు, పెనుగొండ, ప.గో జిల్లా | 58_00 |
| భీమవరం పట్టణశాఖ కార్యకర్త శ్రీమతి ఎ. అనసూయ గారి ద్వారా రు. 500 | |
| శ్రీ పి. నారాయణమూర్తి | 116_00 |
| శ్రీ టి. బాపనయ్య (రాష్ట్ర కౌన్సిలర్) | 116_00 |
| శ్రీమతి ఎ. అనసూయ | 116_00 |
| ,, ఎస్. విజయలక్ష్మి | 10_00 |
| ,, ఎ. మేరీరత్నం | 10_00 |
| ,, కె. లీలాబాయి | 10_00 |
| శ్రీ జె. జె. క్లారీ కృపాబాయి | 10_00 |
| ,, జి. సమాధానం | 10_00 |
| కుమారి యస్ లలిత | 10_00 |
| ,, డి. ప్రభావతి | 10_00 |
| ,, యం. సావిత్రి | 10_00 |
| శ్రీ ఎ. సోమనాథం | 10_00 |
| ,, పి. యస్. యన్. మూర్తి | 10_00 |
| ,, వి. కృష్ణంరాజు | 10_00 |
| ,, వి. వి. రామం | 5_00 |
| ,, డి. వి. శేషయ్య | 5_00 |
| శ్రీమతి వై. యల్. చంద్రావతి | 5_00 |
| ,, మహంకాళి ఆదిలక్ష్మి | 3_00 |
| ,, జి. సూర్యకాంతం | 3_00 |
| ,, బి. కమలరాజు | 5_00 |
| ,, టి. జానికమ్మ | 5_00 |
| ,, పి. మంగాయమ్మ | 5_00 |
| ,, సావిత్రి | 5_00 |
| శ్రీ కె. గౌరీపతి | 1_00 |
| శ్రీ ఎన్. విష్ణుమూర్తి, కల్వకుర్తి సమితి ప్రధాన కార్యదర్శి మ. నగర్‌జిల్లా గారిద్వారా రు. 15/- | |
| శ్రీమతి టి. యీరమ్మ, మార్చాల | 5_00 |
| చైతన్య యువకమండలి సభ్యులు, మార్చాల | 6_00 |
| శ్రీ నిరంజన్, తుర్కలపల్లి | 2_00 |
| శ్రీ టి. పి. భాస్కర్, ముచ్చర్లపల్లి | 2_00 |
| శ్రీ పి. కృష్ణశాస్త్రి, మానేపల్లి. తూ. గో. జిల్లా | 20_00 |
| శ్రీ యం. డి. ఉస్మాన్ అలి, అమలాపురం ,, | 5_00 |
| శ్రీ యం. డి. నిస్సార్‌హుస్సేన్, ,, ,, | 5_00 |
| శ్రీ ఐ. వెంకటరాజు, మొగల్తూరి సమితి, ప. గో జిల్లా సిరగాలపల్లి, ఎ. ఎ | 15_00 |
| శ్రీమతి బి. నరసమ్మ ,, | 15_00 |
| శ్రీ యస్. సత్యనారాయణరాజు ,, (మెయిన్) / శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తి ,, / శ్రీ జి. హనుమంతరావు ,, / శ్రీమతి చినపిల్ల ,, | 58_00 |
| ,, యస్. బాబూరావు అరవిపాలెం | 25_00 |
| ,, యస్.కె. మహమ్మద్ ,, | 5_00 |
| ,, డి. వెంకయ్య ,, | 5_00 |
| శ్రీమతి వి. లక్ష్మీపుష్పం ,, | 5_00 |
| శ్రీ పి. హెచ్. వెంకటశాస్త్రి వద్దిలంక | 15_00 |
| ,, బి నాగేశ్వరరావు మట్లపాలెం, ఎ.ఎ. | 10_00 |
| ,, కె. వెంకటేశ్వరరావు నక్కాపాలెం | 15_00 |
| ,, జె. సత్యం (ప్రధాన కార్యదర్శి, విస్సన్నపేట సమితి) గారిద్వారా 30_00 | |
| ,, కె. బాలసుందరం | 10_00 |
| శ్రీమతి కె. లలితమ్మ (శ్రీరాంపురం) | 10_00 |
| శ్రీ బి. జోజేసు, రెడ్డిగూడెం | 10_00 |
| శ్రీ బోళ్ళ బుచ్చిరాజుగారి ద్వారా, తూ. గో. జిల్లా పి. గన్నవరంసమితి, నాగుల్లంక టి.ఎ.సెంటర్, | 100_00 |
| శ్రీమతి వి. వి. సూర్యకుమారి, ముంజవరపుకొట్టు | 5_00 |
| శ్రీ యి. అప్పారావు గుంటూరుజిల్లా, ద్వారా రు, 351/- | |
| శ్రీ వి. అంకమ్మచౌదరి, జడ్ పి. హైస్కూలు దుగ్గిరాల | 116_00 |
| ,, జి వెంకటేశ్వరరావు, రేవేంద్రపాడు | 10_00 |
| ,, అర్. కోటేశ్వరరావు ,, | 10_00 |
| శ్రీమతి యం. శ్యామలాదేవి, చిలుపూరు | 10_00 |
| కుమారి కె. ప్రమీలాదేవి ,, | 10_00 |
| శ్రీ యడ్ల వెంకటేశ్వరరావు ,, | 10_00 |
| శ్రీ కె. గోవిందరెడ్డి ,, | 10_00 |
| శ్రీమతి యన్. సరోజినీదేవి ,, | 10_00 |
| శ్రీ జి. వెంకటరత్నం ,, | 10_00 |
| శ్రీ వై. దేవసహాయం ,, | 5_00 |
| శ్రీమతి వై. ఎమేల్యమ్మ ,, | 5_00 |
| ,, బి. మేరీకమల ,, | 5_00 |
| ,, కె. మేరీ సువార్తమ్మ ,, | 10_00 |
| ,, కె. సామ్రాజ్యం ,, | 10_00 |
| శ్రీ జి. వి. సుబ్బారావు ,, | 10_00 |
| ,, యం. జాకబ్ ,, | 5_00 |
| శ్రీమతి డి. సామ్రాజ్యం ,, | 5_00 |
| ,, బి. మరియమ్మ ,, | 10_00 |
| శ్రీ యస్ బి. యస్. నూరుద్దీన్ ,, | 5_00 |
| ,, షేక్ ఖాజామోహిద్దీన్ ,, | 5_00 |
| ,, కె. శారి తుమ్మపూడి | 5_00 |
| శ్రీమతి వి. హేమలత ,, | 5_00 |
| శ్రీ వెలివల కృష్ణారావు వల్లభాపురం | 10_00 |
| శ్రీమతి యన్. ఏసుదానమ్మ చిలుపూరు | 10_00 |
| అర్. హెచ్. స్కూలు ఉపాధ్యాయులు, కొలకలూరు | 50_00 |
| | 40,139_60 |




## భూమండలంపై ప్రాణులు

భూ మండలంపై పదిలక్షల జంతుజాతులను, 5 లక్షల వృక్షజాతులను, శాస్త్రజ్ఞులు ఇప్పటివరకు కనుగొన్నారు. భూమి మీదతప్ప ఈ విశాల విశ్వంలో ప్రాణివున్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదు. అట్టి అపురూపమైన ప్రాణి భూమిపై ఎలా ఉద్భవించింది.

మొదట భూమి మండుతున్న అగ్నిగోళంగా వుండేదని, ఆ మంటలనుండి నీటియావిరి మేఘాలు ఏర్పడి విపరీతంగా వర్షాలు కురుస్తూ, తిరిగి ఆ వర్షపునీరు బుస బుసపొంగి మేఘాలు ఏర్పడి తిరిగి వర్షించడం యిలా కోట్ల సంవత్సరాలు జరిగిందని, అప్పుడు సముద్రాలు, భూమి ఏర్పడ్డాయని, భూమిపుట్టి 450 కోట్ల సంవత్సరాలు అయితే అందులో 200 కోట్ల సంవత్సరాలు భూమిపై ఏ విధమైన ప్రాణిలేకుండా దీనితోనే సరిపోయిందని శాస్త్రజ్ఞులు భావించారు. ఆ సముద్రాలలో చేరిన కార్బన్, నైట్రోజన్, ప్రాణ వాయువు, హైడ్రోజన్‌లు అనేకవిధాల కలయికవల్ల సేంద్రియ పదార్థముఏర్పడి, వాటినిబట్టి ప్రొటీన్‌లుఏర్పడి, తరువాత ప్రాథమిక జీవలక్షణాలు కలిగిన కణాలుఏర్పడి, యీవిధంగా ఏర్పడిన వైరస్‌ల నుండి క్రమేణా ఏకకణజీవులు ఫంగస్ వగయిరా ఏర్పడి తరువాత వాటినుండి అమీబాలాంటి బహుకణజీవులు ఏర్పడినవని, వాటినిబట్టి పరిణామక్రమంలో వృక్ష జంతుజాతులు ఏర్పడివుంటాయని ఎక్కువ మంది శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

ఇప్పటికి 250 నుండి 50 కోట్ల సం॥రం వరకు ఏకకణ, బహుకణ జీవులైన ఫంగస్, అమీబా లాంటి జీవులదే యీప్రపంచ మంతా. 50 నుండి 40 కోట్ల సంవత్సరాల వరకు అవి మరికొంత పరిణామం చెంది వీటిలో వెన్నెముకలేని పురుగులుగా మారాయి. 40 నుండి 36 కోట్ల సం॥రంల వరకు అవి మరింత పరిణామం చెంది వెన్నెముకగల జంతువులుగా రూపొంది చేపలు ఉద్భవించాయి. ఈ సందర్భములోనే సముద్రములో నాచు, చిన్న చిన్న నీటి మొక్కలు వెలిశాయి.

ఇప్పటికి 36 నుండి 28 కోట్ల సంవత్సరాల మధ్య ప్రాణులు అపూర్వమైన పరిణామం పొందాయి. నాచు, సముద్రము మొక్కలనుండీ భూమిపై వృక్షజాతులు ఉద్భవించి అరణ్యాలు వెలశాయి అలాగే సముద్రములో చేపలనుండి ప్రాణిమరింత పరిణామం పొంది కప్ప, పీతలాంటి, సముద్రంలోను, భూమిమీద సంచరించగల ఉభయచరాలు పుట్టుకవచ్చాయి. 28 నుండి 20 కోట్ల సంవత్సరాల మధ్య అడవులు మరింత విస్తరించాయి. సముద్రంలో, భూమిపై తిరుగగల భయంకరమైన ఉరుముల బల్లులలాంటి జంతువులు ఉద్భవించి హిమయుగాలలాంటి వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక నశించిపోయాయి. 20 నుండి 7½ కోట్ల సంవత్సరములవరకు పరిణామ క్రమంలో పిల్లలకు పాలిచ్చి పెంచే స్తన్యజీవులు (గబ్బిలం, ఎలుక) ఆకాశంలో విహరించే పక్షులు అవతరించాయి. ఇది పరిణామ క్రమంలో ముఖ్యమైన మార్పు. ఇప్పటికి నాలుగు హిమ యుగాలు వచ్చాయి. అప్పుడు భూమిపై మంచుకప్పబడి ప్రాణికోటి మనలేని పరిస్థితి ఏర్పడుతుంది. తరువాత వెచ్చనికాలం వస్తుంది. అది వేల సంవత్సరాలు వుంటుంది తిరిగి మరో హిమయుగం రావచ్చని శాస్త్రజ్ఞుల అంచనా.

ఇలాంటి హిమయుగాలను తట్టుకొని నిలచిన ప్రాణులనే నేడు మనం చూస్తున్నాము. ఇప్పటికి 7½ కోట్ల సంవత్సరముల నుండి జంతువులలో అనేక పరిణామాల ద్వారా రకరకాల వానరాలు, కోతులు, చింపాంజీలు, గిబ్బన్‌లు,ల పరిణామక్రమంలో, నియాండర్‌తల్ జాతికి చెందిన మానవుడు ఉద్భవించాడు. 7½ కోట్లనుండి 20 లక్షల సం॥రాలవరకు ఇదిపట్టింది. అప్పటికి మానవుడు దిగంబరుడుగా నివసిస్తూ, కొండగుహలలో జీవిస్తూ వేటద్వారానే ఆహారాన్ని సంపాదించుకొన్నవాడు క్రమేణా నిప్పును కనిపెట్టి జీవితంలో విప్లవాన్ని సాధించాడు. అదిఇప్పటికి 20 లక్షల ఏళ్ళనాడు సాధ్యమైంది రాను రాను మానవుడు క్రొత్తరాతి, పాతరాతి యుగాలు అధిగమించి లోహయుగంలోకూడా అడుగుపెట్టాడు. అతని జీవితంలో బాణము లాంటి యంత్రము తయారుచేయుట మరో విప్లవము. క్రమంగా సంచార జీవితం మాని స్థిరపడి పశుపాలన, వ్యవసాయము కనిపెట్టాడు. యీతరుణంలో నాగలి అతను రూపొందించిన మరొక అపూర్వ పరికరము. అందుకే కొందరు మన పురాణాలలోనే పరిణామక్రమం చెప్పబడిందని దానికి ఉదాహరణే మత్స్య (చేప) కూర్మ (ఉభయచరాలు) రామ (బాణము) బలరామ (నాగలి) పరశురామ (లోహపు గొడ్డలి) కృష్ణ (పశువుల కాపరి) మొదలగు దశావతారాలే నని చెపుతుంటారు.

అన్ని పరిణామక్రమాల తరువాత ఆధునిక మానవయుగం 25 వేల సం॥ల నుండి ప్రారంభమైంది. శరవేగంతో అభివృద్ధి చెంది నేటి స్థితికి మానవజాతి చేరుకొంది. భవిష్యత్‌లో కూడా అనేక మార్పులుజరుగవచ్చు. ఇప్పటికిమనలో పరిణామక్రమంలోని లక్షణాలు కనపడతాయి శిశువు పుట్టగానే దేనినైనా పట్టుక వేలాడగలదు. సరీసృపంలా పొట్టతో పాకడం, జంతువులా నాల్గు కాళ్లతో పాకడం, చివరకు నడక పరిణామక్రమమే.

ఈ పరిణామక్రమాన్ని నిర్ణయించడానికి శాస్త్రజ్ఞులకు పాసిల్సు ఉపయోగపడినాయి. వర్షానికి కొట్టుకుపోయి పొరలమధ్య చిక్కిన జంతువులు, ప్రకృతి ఉపద్రవాలవల్ల భూమిలోనికిపోయిన జంతువుల, వృక్షాల కఠినభాగాలు రాళ్ళపై ముద్రలుగా పడతాయి. వాటినే పాసిల్సు అంటారు. ఆ రాతి వయస్సు లెక్కకట్టడంద్వారా ఆ జంతువు లేక వృక్షం ఏకాలానిదో నిర్ణయిస్తారు. యురేనియంలో సగం అణువులు సీసంగా మారటానికి 450 కోట్ల సం॥రంలు, పొటాసియంలో సగం అణువులు కాల్షియంగా మారటానికి 130 కోట్ల సం॥రంలు, కార్బన్‌లో సగం అణువులు నైట్రోజన్‌గా మారటానికి 5720 సం॥రంలు పడుతుంది. ఆ రాళ్ళలోగల అయా పదార్థాల మార్పునిబట్టి కాలనిర్ణయం చేస్తారు.

— సేకరణ : స్వామి.

## కత్తిరింపులు

# విద్యారంగంపై యాజమాన్యం : ఒక ఆలోచన

ఆచార్య మామిడిపూడి వేంకట రంగయ్య

అనేక సంవత్సరాలుగా దేశంలో విద్యారంగం కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉండవలెనా, లేక రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యంలో ఉండవలెనా అనే విషయాన్ని గురించి వాదోప వాదాలు జరుగుతున్నవి. విద్యాభివృద్ధిపట్ల ఆసక్తిగల వారందరు వాటిని గురించి తెలుసుకొనడం అవసరం,

### రాజ్యాంగమూ — విద్య

స్వాతంత్ర్యం లభించిన తర్వాత ఒక క్రొత్త రాజ్యాంగాన్ని నిర్మాణం చేయుటకు మన నాయకులు రాజ్యాంగసభలో సమావేశమై దీనిని గురించి పూర్తిగా ఆలోచించి, ఇది రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉండడమే శ్రేయస్కరమని నిర్ణయించారు. ఈ నిర్ణయం రాజ్యాంగంలో చేర్చబడింది. 1950 నుండి ఇటీవలవరకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక విద్యనుండి ఉన్నత విద్యవరకు విద్యను గురించిన అన్ని విషయాలపై పూర్తి అధికారాన్ని వహించి ఉండినవి. మనదేశం విస్తీర్ణంలో చాలా గొప్పది. పరిస్థితులలో ఒక ప్రాంతానికి ఇంకొక ప్రాంతానికిమధ్య అనేక భేదాలు కనిపిస్తున్నవి. ఇంతేగాక ప్రజలలో భాషనుబట్టి మతాన్నిబట్టి, సంస్కృతినిబట్టి అనేక తారతమ్యాలు అనాదిగా ఏర్పడి ఉన్నవి. విద్యావిధానం దేశ పరిస్థితులకు అనుగుణంగా ఉండడం ఎంతైనా అవసరం, పరిస్థితులలో భిన్నత్వం ఉన్నప్పుడు వాటినిబట్టి విద్యావిధానంలో భిన్నత్వం ఉండడం సహజం, విద్యారంగం రాష్ట్రప్రభుత్వాల యాజమాన్యంలో ఉన్నప్పుడే ఈ ఉద్దేశ్యం నెరవేరగలదు. రాజ్యాంగం విద్యను రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యంలో ఉంచుటకు ఇదియే ప్రధాన కారణం.

### విద్యపై కేంద్రాధికారాలు

కాని ప్రజల మధ్య సమైక్యత ఏర్పడటం కూడా అవసరమే గతంలో సమైక్యతతో కూడిన జాతీయభావం ప్రజలలో ఏర్పడని కారణంగా పరాయివారు పదేపదే మన దేశంపై దండెత్తి దానిని జయించి పరిపాలించ గలిగారు. సమైక్యత వృద్ధిచేయుటకూ దేశ మందంతట ఒకే మోస్తరు విద్యావిధానం ఉండటం చాలా అవసరం. విద్యారంగం కేంద్రప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పుతే ఇది సాధ్యం కాగలదు. ఈ అభిప్రాయం రాజ్యాంగ సభలో కొందరు వ్యక్తం చేశారు. ఇలాగ పరస్పర అభిప్రాయ భేదాలమధ్య సమన్వయం కుదర్చడం అవసరమని భావించి అందునిమిత్తమై కొన్ని అధికారాలను కేంద్రప్రభుత్వానికి ఒప్పగించారు. విద్యా ప్రమాణాలు దిగజారకుండా పర్యవేక్షించుట, వివిధ రాష్ట్రాల విద్యా విధానాల సమన్వయం, విద్యారంగానికి చెందిన పరిశోధనలను గావించుట, ఢిల్లీ అలీఘర్, వారణాసీలలోని విశ్వవిద్యాలయాలను కేంద్ర విశ్వ విద్యాలయాలుగా గుర్తించి, వాటి పరిపాలనా భారాన్ని వహించుట, అవసరమైన పక్షంలో మరికొన్ని కేంద్ర విశ్వవిద్యాలయాలను స్థాపించుట— ఈ అధికారాలలో ప్రధానములైనట్టివి. వీటి ఫలితంగా యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్, యన్.సి.ఇ.ఆర్.టి. సంస్థలు ఏర్పడినవి. వీటిలో మొదటిది విద్యా ప్రమాణాలు దిగజారకుండా పర్యవేక్షించే కార్యక్రమాన్ని, రెండవది పరిశోధన కార్యక్రమాలను సాగిస్తున్నవి. ఈ అధికారాలు సాధనంగా విద్యావిధానం దేశ సమైక్యతను రక్షించుటకు వీలగునట్లు కొన్ని ప్రధానములైన ఆజమాయిషీ కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం సాగిస్తూవున్నది. దీని మూలంగా రాష్ట్రప్రభుత్వాలు కేంద్రప్రభుత్వం మధ్య ఒక విధమైన సామరస్యం ఏర్పడి దేశంలోని విద్యావిధానం సౌష్టవంగా పని చేయడం జరిగినది.

### రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు

కాని ఇంతమాత్రంచే, విద్యావిధానంపట్ల ఎవరికీ తృప్తి కలుగలేదు. మన విద్యారంగం చాలా వెనుకబడి ఉన్నదని, విద్యా ప్రమాణాలు పడిపోయినవని, జపాన్ వంటి అభివృద్ధి గాంచిన దేశాలలోని విద్యా ప్రమాణాలను మనం అందుకోలేక పోతున్నామని విజ్ఞులందరు అభిప్రాయ పడుతున్నారు. ఇందులో గొప్ప సత్యం ఉన్నది. రాజ్యాంగం అమలులోకి వచ్చినతర్వాత పది సంవత్సరాల లోపల ఉచితమైనట్టిన్నీ నిర్బంధమైనట్టిన్నీ ప్రాథమిక విద్యను దేశంలో ప్రవేశపెట్టవలసినట్లు రాజ్యాంగం ఆదేశించినా ఇప్పటివరకు ఆఆదేశానుసారం రాష్ట్రప్రభుత్వాలు కార్యక్రమాలను సాగించలేదు. మాధ్యమిక విద్య నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు అనుగుణంగా రూపొందించవలసిన కార్యక్రమంపట్ల రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధవహించలేదు. ఉన్నత విద్య మూలంగా సాధించవలసిన ఉద్దేశాలను ఆ ప్రభుత్వాలు సాధింపలేకపోయినవి, విద్యారంగంలో రాజకీయాలు ప్రవేశించి విద్యార్థులలో అలజడులకు ఆందోళనలకు దారితీసి, విద్యారగం పూర్తిగా కలుషితమైపోయినది. బాలబాలికలకు యువకులకు నీతి నియమాలను నేర్పి వారిలోని స్వార్థాన్ని తొలగించి, వారిని దేశసేవాపరాయణులుగా చేయుటలో విద్య పటిష్ట సాధనమని భావించి, అందులకుగాను ప్రభుత్వమూ ప్రజలు ఏటేట కోట్లకొలది రూపాయలను ఖర్చుపెట్టినా అనుకొనిన ఆశయం కొంతవరకుకూడా తీరలేదు.

విద్యారంగం దినదినానికి దిగజారిపోతూ ఉన్నదేగాని అభివృద్ధి మార్గంలో నడవడంలేదు. స్వతంత్రం లభించిన తర్వాత, ప్రభుత్వం విద్యారంగంలో జరగవలసిన మార్పులను సూచించుటకై అనేక కమీషన్‌లను, కమిటీలను ఏర్పాటుచేసింది. అవి వాంఛనీయములైన మార్పులను అనేకములను సూచించినవి. కాని ఏ రాష్ట్ర ప్రభుత్వము వాటిని అమలు పరచడంలో శ్రద్ధవహించలేదు. పరాయి పరిపాలన కాలంలో వుండిన విద్యావిధానమే ఇప్పటికికూడా స్థిరపడిపోయినది. దీనికి మూలకారణం సంస్కరణలను ప్రవేశ పెట్టుటకు కావలసిన ఆర్థికవనరు‌లు రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడం అని అనేకుల అభిప్రాయం. ఇందులో చాలా సత్యం ఉన్నది. పన్నుల మూలంగాను ఇతర విధాలుగాను ఏటేట రాష్ట్రాలకు

లభించే ఆదాయం చాలా తక్కువ. కేంద్ర ప్రభుత్వ వశంలో ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చగల వన్నులు అనేకం ఉన్నవి. దీనికితోడు అది విదేశాల నుండి ఆర్థిక సహాయాన్ని పొందే అవకాశం ఉన్నది రాష్ట్ర ప్రభుత్వాలకు అలాంటి అవకాశం లేదు. ఇంతేగాక నోట్లను అచ్చువేసి కావలసిన ధనాన్ని కేంద్రప్రభుత్వము మాత్రమే సేకరించగలదు దేశంలోని ప్రజల నుండి, విదేశాల నుండి రుణ సేకరణ గావించి, తన ఆర్థికవనరులు లేనికారణంచేత రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికార పరిధిలోఉండే విద్యావిధానాన్ని అభివృద్ధి చేయలేనప్పుడు, అలాటివనరులు సమృద్ధిగాగలిగిన కేంద్రప్రభుత్వానికి విద్యారంగంపై యాజమాన్యాన్ని పరివర్తన చేయడం వాంఛనీయ మనే అభిప్రాయం కొన్ని సంవత్సరాలనుండి దేశంలో వ్యాపించింది. కేంద్రంలో విద్యా మంత్రులుగాఉన్న చాగ్లావంటి మేధావులు ఈ అభిప్రాయాన్ని గట్టిగా సమర్థించారు. కాని ఏ రాష్ట్ర ప్రభుత్వము రాజ్యాంగంద్వారా దానికి లభించిన అధికారాన్ని వదలుకొనుటకు అంగీకరించలేదు.

## విద్యపై రాష్ట్రాధికారమే ఉండాలి

చాగ్లా వంటివారు లేవదీసిన వాదం చాలా ప్రమాదకరమని అనేకులు అభిప్రాయ వడుచున్నారు. రాష్ట్రాల పరిధిలో విద్య మాత్రమేగాక, వ్యవసాయం, జలాధారాలకు సంబంధించిన ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పరిశ్రమలు, వైద్యము, ఆరోగ్యము మొదలైన శాఖలు అనేకం ఉన్నవి. దేశాభివృద్ధికి విద్య ఎలాటి సాధనమో, దారిద్ర్య నిర్మూలనానికి, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ఆర్థికాభివృద్ధికి ఈ శాఖలఅభివృద్ధి అలాటి సాధనం. ఆర్థికవనరుల లోపం మూలంగా ఈ శాఖల అభివృద్ధి కుంటుబడి పోతున్నది. ఇంతమాత్రముచేత వీటిని కూడా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి పరివర్తన చేయడం అనవసరమని చెప్పవచ్చు. ఈలాగు జరిగినపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్వతంత్రంగా చెలాయించగల అధికారాలువేవీలేక, అవి పంచాయితీలు, మునిసిపాలిటీలు మొదలైన స్థానిక సంస్థల స్థాయికి దిగజారిపోవడం తప్పదు. పరిపాలనా సౌష్ఠవందృష్ట్యా ఇది అవాంఛనీయ పరిణామం. మనం ఫెడరల్ విధానాన్ని అనుసరించి మన రాజ్యాంగాన్ని రూపొందించినాము. రాష్ట్రాల స్వతంత్ర్య ప్రతిపత్తికి లోపం కలిగించడం ఆ విధానానికి అన్యాయంగా ప్రవర్తించడమే. ఇంతేగాక విద్యవంటి శాఖలను కేంద్ర ప్రభుత్వానికి పరివర్తన చేయడం మూలంగా అది భరించవలసిన బాధ్యత పెరిగిపోతుంది. తలకుమించిన అధికార భారాన్ని దానిపైరుద్దటమే అవుతుంది. ఏ ప్రభుత్వం ఎంతభారాన్ని మోయగలదో అంతభారాన్నే దానిపైన మోపడం ప్రాజ్ఞత.

## విద్యాగ్రాంట్లు పెంచవలసిన అవశ్యకత

అయితే రాష్ట్రాలకు ఆర్థికవనరులు లేనప్పుడు వారికి అధికారాలను ఒప్పగించడం సమంజసమా అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఈ ప్రశ్నకు సమాధానం వాటికి లభించిన అధికారాలను తొలగించడంకాదు. వాటి ఆర్థికవనరులను పెంచడమే దీనికి తగిన సమాధానం. కేంద్రప్రభుత్వం తనకు లభించిన ఆదాయంలో కొంత భాగాన్ని గ్రాంటుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయడం జరుగుతున్నది. ఆ గ్రాంటు మొత్తాన్ని మరికొంత పెంచితే రాష్ట్రాలకు కావలసిన వనరులు సమకూడగలవు. కేంద్ర ప్రభుత్వం గ్రాంటులను పెంచగలస్థితిలో ఉన్నది. దేశంలో అత్యవసర పరిస్థితులు, వాటిమూలంగా ప్రజాస్వామికం బదులు నియంతృత్వ పరిపాలన విధానం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు తమఅభిప్రాయం వ్యక్తం చేయగల అవకాశాన్ని కోల్పోయినవి. దానిఫలితంగా రాజ్యాంగాన్ని మార్చి విద్యపైయాజమాన్యం కేంద్రప్రభుత్వానికి సమర్పించబడింది. కాని జనతాప్రభుత్వం ఏర్పడి రాష్ట్రప్రభుత్వాలు తమ అభిప్రాయాలనువ్యక్తం చేయుటకు పూర్తి అవకాశం లభించింది. దీనికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించడం ఉచితమనే అభిప్రాయం ప్రాబల్యం వహిస్తున్నది. దీనికి సంబంధించి పశ్చిమ బెంగాలు ప్రభుత్వం ఒక నివేదికను తయారుచేసి, కేంద్రప్రభుత్వానికి సమర్పించడం కూడా జరిగింది. ఇతర రాష్ట్రప్రభుత్వాలు అన్నీకాకపోయినా కొన్ని పశ్చిమబెంగాలు ప్రభుత్వంతో ఏకీభావం కలవిగా ఉన్నవి. ఈ ఆందోళనముదిరి, కేంద్ర రాష్ట్రాలమధ్య ద్వేషభావం ఏర్పడుటకు ముందే ఒక రాజీపద్ధతిని రూపొందించడం ఎంతయినా అవసరం. విద్యారంగంపై యజమాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వప్పగించటం ఈ రాజీకి ప్రధాన లక్షణంగా ఉండటం భావ్యం. దీని స్పష్టపరచుటకై నేను ఈ చిన్న వ్యాసాన్ని వ్రాసినాను. విద్యారంగంలో కృషిచేసే వారందరు దీనిని గురించి క్షుణ్ణంగా పరిశీలించవలెనని నేను కోరుతున్నాను.

("తెలుగు విద్యార్థి" సౌజన్యంతో)

★


దీపావళి శుభాకాంక్షలతో

శ్రీ వెంకటరమణ ఫెర్టిలైజర్స్

మామిడికుదురు

రాజోలు తాలూకా, తూర్పుగోదావరిజిల్లా

ఫోన్ నెం : రాటిపాక 56

అన్నిరకముల ఎరువులు,

క్రిమికీటకాది మందులు అమ్మబడును

డిస్ట్రిబ్యూటర్స్ : షావాలెస్ - ఫాక్ట్ లిమిటెడ్

ప్రొప్రైటర్ :

నయినాల సత్యనారాయణమూర్తి




భారత దేశ జనాభా 63 కోట్లు. అందు నిరక్షరాస్యులు 43 కోట్లు. అంటే జనాభాలో 70 శాతం నిరక్షర కుక్షులన్నమాట. ఇక ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొంటే ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంది. జనాభా 4 కోట్ల 35 లక్షలయితే అందు నిరక్షరాస్యులు 3 కోట్లు. ఈ నిరక్షరాస్యత వలన దేశ ప్రగతి కుంటుబడి పోతున్నది. ఉత్పాదనశక్తి తగ్గిపోతున్నది. అపార మానవశక్తి వ్యర్థమౌతున్నది.

మరి దీన్ని నరిజేయుటం ఎలా? సోషలిస్టు దేశాలు యుద్ధ ప్రాతిపదికలో దీన్ని నిర్మూలించాయి. సోషలిజం పేరు జెప్పుకొంటున్న మనదేశంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ప్రణాళికలు మాత్రం కాగితాల మీద పేరుకొంటున్నవి. ఆచరణలో అంతా శూన్యమౌతున్నవి. మననుంచే మార్గంలేక పోలేదని .... అసలు పాలకవర్గాలకు నిరక్షరాస్యత నిర్మూలించే విషయంలో చిత్తశుద్ధి లోపించటమే ప్రధానకారణంగా చెప్పవచ్చు.

# నిర్బంధ ప్రాథమిక విద్య - వయోజన విద్య

— శ్రీ కె. శేషయ్య, బూడిదంపాడు, ఖమ్మం జిల్లా.

దేశంలోని మేధావివర్గాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తమ ఆందోళనలో యీ అంశానికి తక్షణ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సమావేశమైన యు. టి. యఫ్. నూతన కౌన్సిల్ 'వయోజన విద్యా ప్రచారానికి ఉపాధ్యాయవర్గం పూనుకోవాలి' అని నిర్ణయించటం, ఉద్యమంలో దాన్ని ఓ భాగం చేయటం హర్షణీయం.

## నిర్బంధ ప్రాథమిక విద్య - అధిగమింపవలసిన ఆటంకాలు

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి గ్రామంలో నిర్బంధ ప్రాథమిక విద్యాపథక మొకటి ప్రవేశ పెట్టబడింది 6 నుండి 11॥సం.ల వయసుగల పాఠశాలలకురాని బాల, బాలికల పేర్లు నమోదు చేయటం, వారిలో కూడా హరిజన గిరిజన బాల బాలికల్ని జులై 31 నాటికి 50 శాతం తప్పనిసరిగా పాఠశాలరిజిష్టర్‌లో పేర్లువ్రాసి, వారిని బళ్ళల్లోకి వచ్చేట్టుగా చేయటం ఆ బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంచటం, ఆ పథకంలోని కొన్ని అంశాలు.

వాటిని అమలు పరచటానికి ఉపాధ్యాయులు పూనుకోవల్సిందే కాని అంతకుముందు ప్రభుత్వం తీసుకోవల్సిన చర్యలు అనేకం ఉన్నవి. గ్రామీణప్రాంతాల్లో ఇప్పుడున్న చాలా ప్రాథమిక పాఠశాలలు గొడ్లపాకల కంటె హీనంగా ఉన్నవి. చాలా వాటికి పైన కప్పుండదు. కూర్చోటానికి బెంచీలుండవు. అంతా దుమ్మూ ధూళీ. ఏ ఆకర్షణాలేని అమురికి ఇరుకు గదుల్లో పసిపిల్లలు స్థిరచిత్తంతో విద్యాభ్యాసం చేయాలి. ఈ పరిస్థితి ఇలాఉంటే చాలా వాటిల్లో తగినంతమంది ఉపాధ్యాయులుండరు. బోధనోపకరణాలు అసలుండవు సుద్దముక్కలకు కూడా కరువే. కాన ప్రభుత్వం ముందు యీలోట్లు తీర్చాలి. ఆకర్షణీయమైన బడి వాతావరణం కల్పించాలి. ఆధునిక బోధనోపకరణాల్ని అన్ని పాఠశాలలకు సమకూర్చాలి. తగినంత మంది సిబ్బందిని నియమించాలి. వారికి తగిన జీతనాతాలివ్వాలి.

ఇక పిల్లల సంగతి. గ్రామీణ ప్రాంతాల్లో హరిజన, గిరిజన, ఇతర ఆర్థికంగా వెనుక బడిన ప్రజలు, వారి కుటుంబాలు కటిక దరిద్రం అనుభవిస్తున్నారు.

## రెక్కాడితేగాని డొక్కాడని స్థితి

తమబిడ్డలు తమలాగా ఎద్దుమొద్దుబ్రతుకులు బ్రతకగూడదనీ, వాళ్ళయినా సుఖంగా బ్రతకాలనీ, ప్రతి తల్లిదండ్రులకూ ఉంటుంది కాని ఆర్థిక దుస్థితివలన వాళ్ళ ఆశలు అడియాశలవు తున్నయ్. బిడ్డల సంపాదన కూడా కుటుంబం గడవటానికి అత్యవసరమవుతున్నది. ఏ గొడ్లకాడ పెట్టో, జీతగాడిగా వుంచో, పొయిలోకి చితుకులు ఏరుకురావటానికో, తాము పనుల్లోకి వెళ్ళినపుడు ఇళ్ళ దగ్గర పసిబిడ్డల్ని ఆడించటానికో బిడ్డల్ని ఉపయోగించుకుంటున్నారు ఒకవేళ బడికిపంపినా వాళ్ళకు కావల్సిన పలకా, బలపం, పుస్తకాలు కనీసావసరాల్ని కూడా తీర్చలేక పోతున్నారు. పొట్టగడవటమే కష్టమైనపుడు బిడ్డలకు కావల్సిన బట్టలు, పుస్తకాలు ఎక్కడినుండి తేగలరు? వారి భవిష్యత్తు ఎలా ఉజ్వలంగా తీర్చగలరు? వారి బ్రతుకంతా దినదిన గండం.... నూరేళ్ళాయుస్సు. ఈ దుస్థితి తీరే మౌలికమైన సాంఘిక ఆర్థిక మార్పులు తీసుకురానిదే ఏ ప్రయత్నమైనా బూడిదలోపోసిన పన్నీరవుతుంది.

ఇది ఇలా ఉంటే బడికివచ్చే పిల్లలుకూడా పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. బక్కచిక్కి ఉంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నారు. దానితోపాటు మేధాశక్తి కోల్పోతున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల బాలబాలికలకు సంవత్సరానికి 20 రు.ల నుండి 50 రు.ల దాకా ఉపకార వేతనం ఇచ్చినంత మాత్రాన అది వారియొక్క కనీసావసరాన్ని కూడా తీర్చటంలేదు. ఈ స్థితిలో రాష్ట్రంలో వేలకొలది ప్రాథమిక పాఠశాలలు ఉండగా వాటిలో ఏవో కొన్నిటిని ఆదర్శ పాఠశాలలుగా ప్రకటించి, అక్కడ చదువు బాలబాలికలకు మాత్రం మధ్యాహ్న భోజనం, బట్టలు, పుస్తకాలు, ఉపకార వేతనాలు ఇచ్చినంతమాత్రాన అన్ని గ్రామాలవారు వాటిల్లోచేరి చదువుకొనే అవకాశం ఉండదు. కాన ప్రభుత్వం కల్పించే సదుపాయాలు అన్ని ప్రాథమిక పాఠశాలలకు కలిగిస్తేనే కొంతలో కొంత ప్రయోజనం ఉంటుంది.

కాన ప్రభుత్వం ప్రకటించిన పథకం అన్నివిధాల మంచి ఫలితాలను సాధించాలంటే తక్షణం యీ క్రింది చర్యలు తీసుకోవాలి

1. ఖేర్‌కమిటీ సిఫార్సుల ప్రకారం జాతీయాదాయంలో

10 శాతం విద్యకు కేటాయించాలి. అందులో కూడా మూడువంతులు ప్రాథమిక విద్యాభివృద్ధికి వినియోగించాలి.

2. ప్రస్తుతం గ్రామాలలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పంచాయతీరాజ్ నుండి విద్యను వేరుచేసి చట్ట బద్ధ విద్యా బోర్డులకు వాటిని అప్పగించాలి.

3. గ్రామీణ ఆర్థిక దుస్థితి పోయే మౌలిక సాంఘిక ఆర్థిక మార్పులు తీసుకు రావాలి.

4. ఆర్థికంగా వెనుకబడినవారి పిల్లల పోషణాభారం ప్రభుత్వమే వహించి, వారికి కావల్సిన దుస్తులు, పుస్తకాలు ఉచితంగా సప్లై చేయాలి.

5. పాఠ్యగ్రంధాలు జీవిత వాస్తవాల్ని ప్రతిబింబించాలి.

6. ఆధునిక బోధనా పరికరాల్ని సమకూర్చి తగినంతమంది టీచర్లను నియమించాలి. టీచర్ల జీవనపరిస్థితుల్ని మరింత మెరుగు పరచాలి.

—పై కనీసచర్యలు తీసుకోనిదే ఎన్నిప్రణాళికలు రూపొందించినా, ఎన్నిపథకాలు అమల్లో పెట్టినా అవి బూడిదలో పోసిన పన్నీటి సామెత అవుతాయి.

## వయోజన విద్యాకేంద్రాలు

నిరక్షరాస్యతను నిర్మూలించే రెండో కర్తవ్యం వయోజన విద్యా ప్రచారం. దీనికికూడా ప్రభుత్వం ఓ పథకం ప్రకటించింది. కేంద్రవిద్యామంత్రి వయోజనవిద్యపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటామని, 200 కోట్లు దానికి కేటాయించామని పార్లమెంటులో ప్రకటించారు.

25 సం. ల వయస్సు పైబడిన నిరక్షరాస్యులందరి పేర్లు నమోదు చేయాలని, ముందు ఒక్కొక్క కేంద్రంలో 30 మందికి అక్టోబరు 2 నుండి వయోజన విద్యా కేంద్రాలు తెరవాలనీ, అవి రాత్రివేళ 7 గం. నుండి 9 గం. వరకు పనిచేస్తాయని, వాటిల్లో ఉపాధ్యాయులుగా పనిచేసేవారి కనీసార్హత 7 వ తరగతి అనీ, రిటైరైన టీచర్లు, ఉద్యోగులు పాల్గొనవచ్చనీ, ప్రతిఫలంగా రు. 50 లు ఇస్తామనీ ప్రభుత్వం ఓ పథకం ప్రకటించింది.

పై ఇబ్బందులే ఇక్కడా ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన తరగతుల కుటుంబాల వయోజనులు పాలేర్లుగానో, వ్యవసాయ కూలీలుగానో, పట్టణాల్లో అయితే రిక్షా వాలాలుగానో, ఏదొక పనిలోనో పగలంతా రెక్కలు ముక్కలయ్యే చాకిరీలో మునిగివుంటారు. ఓప్రక్క పని దొరకటం, మరోప్రక్క కుటుంబపోషణ వారికి సమస్యలుగా ఉంటాయి. కష్టాల్ని మర్చిపోవటానికి చాలామంది త్రాగుడుకు అలవాటుపడి ఉంటారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరోయిబ్బందికూడా ఉంది. భూస్వాముల ఇళ్ళల్లో పాలేర్లు కోడికూసింది మొదలు ప్రొద్దుపోయే దాకా బండచాకిరీలో మునిగిఉంటారు. అపనంతా చేస్తేగాని ఆసాములు వాళ్ళని ఇళ్ళనుండి కదలనీయరు. వాళ్ళు 7 గం. లకే వయోజన కేంద్రాలకు రావటం యీస్థితిలో దుస్సాధ్యమే అవుతుంది. రెక్కలు ముక్కలై వళ్ళంతా హూనమై ఇంటికివస్తే సరియైన తిండిలేక చీకుల్లో చింతల్లో మునిగి ఉన్నవాళ్ళను కేంద్రాలకు రప్పించటం ప్రత్యేక సమస్య.

పురుషుల సంగతి ఇలాఉంటే సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీల విషయం మరో విషమసమస్య. వాళ్ళుభర్తల్తోపాటు చాకిరీచేస్తే


SUJATA SUPPLY COMPANY

DEVICHOWK, RAJAHMUNDRY

MANAGING PARTNER : K. RAMARAO

దీపావళి శుభాకాంక్షలతో

మావద్ద వివాహాది శుభకార్యము లకు వలయు షామియానాలు, టేబిల్సు, చైర్సు, వంటసామగ్రి, పలావు డేగిషాలు మొదలగునవి సరసమైన రేట్లకు సప్లయి చేయ బడును.


తప్ప పొట్టగడవదు అపైన వంటవార్పుచేసి, పిల్లల్ని సముదాయించి, కేంద్రాలకు రావాలి. అంతేగాక గ్రామాల్లో మూఢవిశ్వాసాలు ప్రబలి ఉన్నందున స్త్రీలు పలుగురితో తిరగటం, చదవటం ఎబ్బెట్టుగా భావిస్తారు. తరతరాలనుండి అణచివుంచిన స్త్రీ జాతిలో స్వతంత్ర బుద్ధి విద్యాకాంక్ష అతితక్కువగా ఉంటాయి.

వీటి నధిగమించాలంటే ఈక్రింది కనీసచర్యలు తీసుకోవాలి:

1. వ్యవసాయ కార్మికుల చట్టంలో పనివేళలు-పనిగంటలు కనీసవేతనం ఖచ్చితంగా అమలు జరిగేట్టు చూడాలి.

2. ఆర్థికమైన వెసులుబాటుకలిగిస్తూ వారికికొన్ని రాయితీలు ప్రకటించాలి.

3. పుస్తకాలు వగైరా ఉచితంగా ఇవ్వాలి.

4. అన్నిటికంటె ముఖ్యమైనది.... రేడియో, టెలివిజన్ సినిమాల్ని ఆధునిక విజ్ఞానసాధనాల్ని ప్రయోజనాత్మకంగా రూపొందించి; విద్యపై అభిరుచి కల్గించి విద్యాప్రచారానికి ఉపయోగించాలి.

5. మూఢ విశ్వాసాలు తొలగించే సాంఘిక, ఆర్థిక ప్రగతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి.

6. వారికి ప్రత్యేక ఉపాధి సౌకర్యాలు కల్పించాలి.

ఈ విధంగా ప్రభుత్వం నిర్మాణయుతంగా డబ్బు ఎక్కడుందో కనిపెట్టి దానికి నిరుగుడు చర్యలు తీసుకొంటూ, కనీసావసరాలు తీరుస్తూ, ఉపాధ్యాయ. ఉద్యోగ సంఘాలయొక్క, విద్యార్థి సంఘాలయొక్క, అన్ని ప్రజాసంఘాలయొక్క సహకారం తీసుకొంటూ పథకాలు అమలు జరపాలి. పెద్ద ఉద్యమంగా దీన్ని జయప్రదం చేయాలి.

# జీవిత చందాదార్లు, యు. పి. స్కూలు, రాపల్లి, ఖమ్మంజిల్లా.



266. శ్రీ జి. విశ్వనాధరావు



267. శ్రీ యస్. కోటయ్య



268. శ్రీ జి. రామకోటి



269. శ్రీ కె.వి. రామిరెడ్డి



291. శ్రీ పి.వి. కృష్ణారావు



278 శ్రీ జాగర్లమూడి మల్లిఖార్జునరావు
జాగర్లమూడివారిపాలెం, ప్రకాశంజిల్లా



312. శ్రీ పి. వెంకట నరసయ్య దంపతులు
పూలపల్లి, ప. గో. జిల్లా



313. శ్రీ పి. కృష్ణమూర్తి
పాశర్లపూడిలంక, తూ. గో. జిల్లా



317. శ్రీ యస్. సూర్యప్రకాశరావు
మంచిలి, ప.గో. జిల్లా

# జీవిత చందాదార్లు, మొగల్తూరి సమితి, ప. గో. జిల్లా



271. శ్రీ కె. వెంకటేశ్వరరావు



శ్రీ యల్. గంగభోగిరాజు



శ్రీ సి. హెచ్. వెంకటశాస్త్రి



శ్రీ కె. యన్. శ్రీరాములు



195. శ్రీ కె. ఆర్. కె. ఆచార్యులు



210. శ్రీ డి. వి. యస్. శర్మ

భవన నిధికి రు. 116 విరాళం



చి॥ మైనేని శివరామకృష్ణ, ఇందిరాదేవి దంపతులు
ఇంటూరు, గుంటూరు జిల్లా

భవన నిధికి రు. 116 విరాళం



శ్రీ యు. అమ్మిరాజు దంపతులు
శాపేశ్వరం, తూ॥ గో॥ జిల్లా

314. శ్రీ కె వెంకటేశ్వర రావు, జిన్నారం, ఖమ్మంజిల్లా.

315. శ్రీ ప్రిన్సిపాల్, ఆంధ్ర భారతి జూనియర్ కాలేజీ, వరంగల్.

316. శ్రీ బి. సత్యనారాయణ గోడిలంక, తూ॥గో॥ జిల్లా

318. శ్రీ వి. వి. నరసింహ మూర్తి, వీరవల్లి వారిపాలెం, ప. గో. జిల్లా.

319. శ్రీ కె. రామారావు బండారులంక, తూ.గో.జిల్లా

320. కుమారి యం. యస్. ప్రభావతి, మాగాం, తూ. గో. జిల్లా.

# సమస్యాతోరణం

## క్రాఫ్ట్ టీచర్ల సమస్యలు

— శ్రీ డి.వి.ఎల్.ఎస్. నారాయణ,
దుగ్గిరాల.

1. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే గుర్తింపబడిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులు ఎ. పి. ఇ. ఆర్. పేజీ 164, ఛాప్టర్ VIII రూల్ నెం. 359 ప్రకారం (1) ఉడ్‌వర్క్ (2) వీవింగు (3) మ్యూజిక్ (4) డ్రాయింగు (5) నీడిల్‌వర్క్ (5) డ్రెస్‌మేకింగ్ (6) అగ్రికల్చర్ (7) టైప్‌రైటింగ్ (8) బుక్‌కీపింగ్ అనేవి సమానార్హతలు గలవి.

2. టెక్నికల్‌పరీక్ష లోయర్ అయి, లోయర్ టి.టి.పి. అయి, VIII స్టాండర్డ్‌గాని, థర్డ్ ఫారంగాని ప్యాసయిన II గ్రేడ్ ఇన్‌స్ట్రక్టర్ అని, టెక్నికల్ హైయర్, టి. టి. పి. హైయర్, యస్.యస్.యల్.సి. ప్యాసయిన గ్రేడ్ I ఇన్‌స్ట్రక్టర్ అని విభజింపబడి హైస్కూళ్ళలో మాత్రం గ్రేడ్‌లవారీ జీతాలు పొందుతున్నారు.

3. అప్పర్ ప్రైమరీస్కూళ్ళలో పైఅర్హతలు గలిగి పని చేయు పి వి ఐ.లు మాత్రం గ్రేడుల బట్టిగాక కొన్ని కేటగిరీలకు (1. నీడిల్‌వర్క్ 2. వీవింగ్ 3. మ్యూజిక్ 4. డ్రాయింగ్ 5. ఉడ్ వర్క్) 1-11-61 నుండి రు. 80-4-100-5-150, 19-3-69 నుండి రు. 96-6-144-8-200, 1-1-74 నుండి రు. 250-10-430 స్కేళ్ళు ఇచ్చుచున్నారు.

4. కాని ఎగ్రికల్చర్‌వారికి మాత్రము మొదటిది లోయర్ గ్రేడ్ అని, రెండవది హైయర్ గ్రేడ్ అని విభజించక హైయర్ గ్రేడ్ స్కేలు 1-11-61 నుండి రు 65-2-95, 19-3-68 నుండి రు 75-3-96-5-136 స్కేలు ఇచ్చారు. 1-1-74 రివైజ్‌డ్ స్కేలులో హైయర్ గ్రేడ్ స్కేలు క్రింద "అదర్ హోల్డింగ్ దిసేమ్ స్కేల్ ఆవ్ పే" అనే వాక్యం లేకపోవుటచే ఎగ్రికల్చర్ వారికి ఏ స్కేలు లేదనిచెప్తూ ఇంతవరకు వారి ఫిక్సేషన్ కాలేదు. వారికి రివైజ్‌డ్‌స్కేలు అసలులేదని కూడ అధికారులు చెప్తున్నారు. దానివలన మా తర్వాత చేరిన ఇతర కేటగిరీలవారు రు 168 పే తీసుకొనుచుండగా మేము మాత్రం రు 110 స్కేలులోనే ఉండటం సాగుతున్నది.

5. ఒకే అర్హతగల సెకండరీగ్రేడ్ బి. ఇ. డి లు ఎలిమెంటరీలో పనిచేసినా, హైస్కూలులో పనిచేసినా ఒక స్కేలు పొందుతుండగా సమానార్హతలు గల సర్టిఫికెట్ కోర్సుల వారికి మాత్రం ఒకరికొక స్కేలు, మరొకరికి యింకొక స్కేలు ఇవ్వటం జరుగుతున్నది.

6. సమానార్హతలున్నా ఎలిమెంటరీ స్కూలులో పనిచేసే వారికి పి. వి. ఐ. లని, హైస్కూలులో పనిచేసేవారికి క్రాఫ్ట్‌ఇన్‌స్ట్రక్టర్ అని పేరుపెట్టి చెరొకస్కేలు ఇవ్వటం మా కేటగిరీలో సాగుతున్న విచక్షణకు పరాకాష్ఠ.

7. ప్రతి జి. ఓ. లోను క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లని, గుర్తింపబడిన సర్టిఫికెట్ కోర్సుల పేర్లన్నీ ఉండక కొన్నిపేర్లు మాత్రమే ఉండుటచే వారికి మాత్రమే జి. ఓ. ఉపయోగపడుతున్నది. మిగిలిన వారు మరల ఆందోళన చేయాల్సివస్తున్నది.

8. మళ్ళీ ప్రతి జి. ఓ. క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లకు ఒకసారి, పి. వి. ఐ. లను ఇంకొకసారి పుట్టించాల్సి వస్తున్నది.

కాన యీక్రింది చర్యలుతీసుకొని అందరికి సమన్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

1. సమాన అర్హతలకు సమాన జీతం ఇవ్వాలి.

2. ఎలిమెంటరీ, హైస్కూలు అను భేదంలేకుండా గ్రేడ్ I, గ్రేడ్ II అని అర్హతలనుబట్టి విభజించి స్కేళ్ళు నిర్ణయించాలి.

3. ఎ పి ఇ.ఆర్.లో చూపబడిన అన్నిరకాల ఇన్‌స్ట్రక్టర్లను గ్రేడ్‌వారీ జీతాలు జి. ఓ. లో ఒకేసారి అన్వయించేట్లు నిర్ణయించాలి.

4. పి. వి. ఐ. అనే పదం రద్దుచేసి క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టరు గ్రేడ్ I, గ్రేడ్ II గా విభజించాలి.

5. ఎ.పి.ఇ.ఆర్ రూల్ 74లోనే హైస్కూళ్ళు, మిడిల్ స్కూళ్ళకు కావలసినపోస్టులు క్వాలిఫికేషన్లు చూపబడినవి. ఇపుడా మిడిల్‌స్కూళ్ళు అప్పర్‌ప్రైమరీ స్కూళ్ళుగా వ్యవహరింపబడుతున్నవి. సెకండరీగ్రేడ్లకు, బి.ఇడి. లను ఎక్కడ పనిచేసినా అర్హతనుబట్టి స్కేళ్ళు ఇస్తున్నట్టు క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్‌లకు గూడ అర్హతలబట్టి సమాన స్కేళ్ళు ఇవ్వాలి.

ఇంతకీ నేను పనిచేస్తున్నది యు.పి. స్కూల్లో. అర్హతలు (1) ఎగ్రికల్చర్ టెక్నికల్ హైయర్ (2) టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ హైయర్ (3) యస్.యస్.యల్.సి. (4) 18 సం॥ల సర్వీసు. జీతం మాత్రం రు 110-00 + 120-00.

## సెలక్షన్ గ్రేడ్లూ-అప్ గ్రేడ్లూ

**సెలక్షన్ గ్రేడ్ :** సెలక్షన్ గ్రేడ్ పొందిన అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులు డి ఎ. మెర్జ్‌డ్ వేతనములకు ఆప్షన్ మార్చుకొనవచ్చును. 96-200 స్కేలువారు 1-4-74గాని, 1-4-75 గాని ఆప్షన్ మార్చుకొనవచ్చును. మేగ్జిమం చేరినచో వారికి సెలక్షన్ గ్రేడ్‌ఇచ్చిన తేదీయే ఇంక్రిమెంట్ తేదీ అవుతుంది. కాన వారు ఆ తేదీన పాతస్కేలులో రు. 210 ఫిక్సు చేయించుకోవాలి.

ఆ తర్వాత మెర్జ్‌డ్ స్కేళ్ళలో 1-4-74గాని 1-4-75గాని ఏ తేదీన సెలక్షన్ గ్రేడ్ వచ్చిన ఆ తేదీకి ఆప్షన్ ఇచ్చుకోవాలి. అలా మేగ్జిమం చేరని వారికి 200-240 స్కేలులోకి వచ్చే అవకాశంలేదు.

కానవారు ప్రస్తుత తేదీ ఫిక్సేషన్ అలాగేవుంచి దానిని 290-520కి యఫ్. ఆర్. 22 ఎ (1) ప్రకారం పై స్టేజీలో ఫిక్సు చేయించుకోవాలి. ఆ సెలక్షన్ గ్రేడ్ పొందినవారు రిటైరైనా, మరణించినా, ప్రమోషన్ పొందినా, ఆ ఖాళీలో కొత్తవారిని నియమించాల్సివుంది.

**అప్ గ్రేడ్ :** 26-1-76 నాటికి బి.ఇడి. ప్యాసయినవారే ప్రమోషన్‌కు అర్హులని జి.ఓ.లో వున్నదానిని 15 మంది ఉపాధ్యాయులు ట్రిబ్యునల్‌లో ఛాలెంజీచేసి రిట్ వేయగా జి.ఓ. పుట్టిన తేదీకి అర్హులైన వారందరికి అప్‌గ్రేడ్ చేయాలని ఆగష్టు 8 న ట్రిబ్యునల్ తీర్పుఇచ్చింది.

# విద్య రాష్ట్ర జాబితాలోనే ఉండాలి!

## తూ. గో. జిల్లా విద్యా మహాసభల గోష్ఠిలో ప్రముఖుల ఉద్ఘాటన

వివిధ భాషలు, సంస్కృతులు ఉన్న మనదేశంలో రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించాలన్నా, భౌతిక వనరులు పెంపొందించు కోవాలన్నా, మాతృభాషలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నా, ఫెడరల్ రాజ్యాంగ సూత్రాలు అమలులోకి రావాలన్నా, విద్య రాష్ట్ర పరిధి లోనే ఉండాలని 78 సెప్టెంబరు 2,3, తేదీలలో పెద్దాపురం లూథరన్ హైస్కూలులో జరిగిన జిల్లా 10వ విద్యామహాసభల్లో శ్రీ మోటూరు హనుమంతరావు (రాష్ట్రమార్కిస్టుపార్టీ కార్యదర్శి, యం.యల్.సి) విద్యాగోష్ఠిలో పాల్గొంటూ ఉద్ఘాటించారు.



విద్యా గోష్ఠిలో శ్రీ మోటూరు హనుమంతరావు

సెప్టెంబరు 2వ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకను అప్యాన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ముప్పన రామారావు, ఉద్యమ పతాకను లూథరన్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. యస్. డేవిడ్‌రాజు ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభ మయ్యాయి. ఆ సందర్భాన శ్రీ కె. అప్పలస్వామి, శ్రీ కె. గంగిశెట్టి గార్లు పతాక గేయాల్ని ఉత్తేజకరంగా గానం చేశారు.

మహాసభల ప్రారంభోత్సవ సభకు యు.టి.యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి అధ్యక్షతవహించారు. శ్రీ ముప్పన రామారావు ప్రతినిధులకు స్వాగతంచెప్పారు. పెద్దాపురం ఆర్ డి ఓ. శ్రీ జి. నరేంద్రనాథ్ ప్రారంభోపన్యాసం చేశారు. పిదప మహారాణి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. శేషగిరిరావు, బి.డి.ఓ. శ్రీ ఎ. వెంక టేశ్వర్లు, మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎ.జె.వి యల్. నరసింహారావు, ప్రముఖ సి. ఐ. టి. యు. నాయకులు శ్రీ జి. యస్. బాలాజీదాస్, శ్రీ రాజా చెన్నయ్యదొరగార్లు విద్యా సమస్యలపై ప్రసంగించారు.

పిదప జిల్లాసంఘ అధ్యక్షులు శ్రీ పి.బి. ముత్తారావు అధ్యక్ష తన ప్రతినిధులసభ ప్రారంభమయింది. జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు సంఘ కార్యకలాపాల నివేదికను సభకు సమర్పించారు. చర్చల్లో 40 మందిదాకా పాల్గొని ఉద్యమాభి వృద్ధికి నిర్మాణయుతంగా సూచనలు చేసినపిదప నివేదికలు ఆమో దింపబడ్డాయి.



పతాక వందన దృశ్యం

మధ్యాహ్నం 4 గం. లకు శ్రీ డి. శేషగిరిరావు అధ్యక్షతన విద్యాగోష్ఠి ప్రారంభమయింది. మాతృభాషలో విద్యాబోధన అను అంశంపై అమలాపురం యస్. కె. ఆర్. కాలేజీ లెక్చరర్ శ్రీవాస మూర్తి ప్రధానోపన్యాసం చేశారు. పెద్దాపురం యస్. వి. హైస్కూలు ప్రధానోపాధ్యాయుల శ్రీ జి.నాగేశ్వరరావు, శ్రీ వెంకటస్వామిగార్లు కూడా ఆ సమస్యపై ప్రసంగించారు.

మొదట ఈ మధ్యకాలంలో మరణించిన వివిధ ప్రముఖులకు సంతాపం తెల్పుతూ సభ శ్రద్ధాంజలి ఘటించింది.

రెండవరోజు కార్యక్రమం ప్రతినిధుల సభతో ప్రారంభ మయింది. సర్వశ్రీ శ్రీ రామమూర్తి, జి.యస్. మూర్తి, టి. వెంక ట్రావు, జి. బాలసుబ్బయ్య విద్యా సమస్యలకు చెందిన వివిధ తీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చానంతరం అవి ఆమోదింపబడ్డాయి.

పిదప శ్రీ యం. మాధవరావు (యం.యల్.సి) అధ్యక్షతన రెండవరోజు విద్యాగోష్ఠి జరిగింది, రాష్ట్రాల అధీనంలో విద్య ఉండవలసిన అవశ్యకతగూర్చి శ్రీ మోటూరి హనుమంతరావుగారు సుదీర్ఘోపన్యాసం చేశారు. తూ. గో. జిల్లా జనతాపార్టీ అధ్యక్షులు



స్వాగతం చెప్తున్న శ్రీ ముప్పన రామారావు

శ్రీ కౌతా జనార్థనరావు, శ్రీ జ్ఞానానందకవి ప్రబోధాత్మక సందేశా లిచ్చారు. మహాసభకు రాష్ట్ర కేంద్ర మంత్రులతోబాటు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ కె.సి. అబ్రహాం, పార్లమెంటులో మార్కిస్టు పార్టీ నాయకులు శ్రీ సమర్‌ముఖర్జీ, ఆల్ బెంగాల్ టీచర్స్ అసోసి యేషన్ సందేశాలు పంపారు.



## ఉత్తేజం కల్గించిన ఊరేగింపు

2వ తేదీ సాయంత్రం పట్టణంలో జరిగిన ఊరేగింపు పెద్దా పురం ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో కనివిని యెరుగని రీతిలో అపూర్వ ఉత్తేజం కల్గించింది. వెయ్యిమందికి పైగా ప్రతినిధులు. మహిళా ప్రతినిధులు ముందు నడువగా, యు.టి.యఫ్. పతాకాలు రెపరెప లాడుతుండగా బ్యానర్లతో, ప్లేకార్డులతో క్రమశిక్షణతో ఊరేగింపు సాగింది. ఉపాధ్యాయ కోర్కెలతో పురవీధులు ప్రతి ధ్వనించాయి.

## ముగింపు మహాసభ

ముగింపు సభలు యు. టి. యఫ్. అధ్యక్షులు శ్రీ కె. నారా యణరావు అధ్యక్షతనజరిగాయి. గౌ. విద్యాశాఖామంత్రి శ్రీ భవనం వెంకట్రామారెడ్డి ప్రసంగిస్తూ యీ మహాసభకు పోవద్దని తనకు అనేకమంది సలహాలిచ్చారని, ఉపాధ్యాయులెక్కడ సమావేశమైతే అక్కడికి పోవటం తన కర్తవ్యమని చెప్తూ సభల్ని అత్యంత జయ ప్రదంగా నిర్వహించిన కార్యకర్తల్ని అభినందించారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన జీతాలువిధిగా చెల్లించాలని వేదికపైన గల డి. యి. ఓ. గార్ని హెచ్చరించారు. పిదప శ్రీ యం. మాధవరావు (యం. యల్. సి.) వివిధ విద్యాసమస్యల్ని సభికుల దృష్టికితెచ్చి సంఘటిత పోరాటశక్తితో ముందుకుపోతున్న యు.టి. యఫ్. ను అభినందించారు. శ్రీ వి. సూర్యనారాయణరాజు విద్యా మంత్రిగార్కి విజ్ఞప్తి పత్రం సమర్పించారు. నూతనంగా ఎన్నికైన ఆఫీసుబేరర్లు మంత్రిగార్కి పరిచయం చేయబడ్డారు.

## వైజ్ఞానిక కార్యక్రమాలు

సామర్లకోట సమితిశాఖవారు "నైమిశారణ్యం" అనే నాటికను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. శ్రీ సలాది భాస్కరరావు నర్తనశాల రాజకీయ హరికథ చెప్పి శ్రోతల్ని ఉర్రూత లూగించారు.

ఈవిధంగా వ్యతిరేకులు ఎంత దుష్ప్రచారంచేసినా మహా సభల్లో అపూర్వచైతన్యం ప్రదర్శింపబడి దిగ్విజయం అయ్యాయి.

ముఖ్యంగా పెద్దాపురం, శంఖవరం, రంగంపేట, పిఠాపురం, సామర్లకోట సమితుల్లో ఉద్యమవ్యాప్తికి, నూతనోత్తేజానికి యీ మహాసభలు తోడ్పడ్డాయి.

కాకలుదీరిన కార్యకర్తలు, విద్యాభిమానులైన పట్టణపెద్దలు ముఖ్యంగా లూథరన్ హైస్కూలు స్టాఫ్ అపూర్వ సహకారమిచ్చి మహాసభల దిగ్విజయానికి తోడ్పడ్డారు. విశాలమైన తమ భవనాల్లో సభలు జరుపుకోటానికి అనుమతినిచ్చిన ప్రధానోపాధ్యాయులు శ్రీ డేవిడ్‌రాజుగారిచ్చిన సహకారం సాటిలేనిది. ఇతర సిబ్బంది వివిధ కమిటీలుగా ఏర్పడి బాధ్యతలు నిర్వహించిన తీరు ప్రశంసనీయం.

ఆహ్వానసంఘం ఉచితభోజన ఫలహారాలనుఏర్పాట్లు చేసింది. ఆ బాధ్యతలు యన్.జి.ఓ. నాయకులు సర్వశ్రీ కె. సూర్యనారా యణ, కనకం, జి. వేణునాధం, యస్. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సీనియర్ నాయకులు శ్రీ యు. అమ్మిరాజు కడుసమర్థతతో నిర్వ హించి అందరి ప్రశంసలు పొందేరు.

## నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా శ్రీ పి.బి.ముత్తారావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ జి. చిట్టెయ్య, ఎ. సత్యనారాయణరాజు, టి. వెంకట్రావు, జి. బాల సుబ్బయ్యగార్లు, ప్రధానకార్యదర్శిగా శ్రీ వి. సూర్యనారాయణరాజు, కార్యదర్శులుగా సర్వశ్రీ జి. శ్రీరామమూర్తి, కె. బ్రహ్మాజీరావు, బి. లచ్చారావు, జి.యన్. మూర్తి మరి 29మంది కార్యవర్గ సభ్యులు 16 మంది రాష్ట్ర కౌన్సిలర్లు నూతన కౌన్సిల్లో ఎన్నుకోబడ్డారు.

శ్రీ మందిపూడి రుద్రరాజు వందన సమర్పణ చేయగా ఆ మహాసభ విజయ స్మృతుల్ని, సందేశాలను గుండెల నిండా నింపుకొని నవచైతన్యంతో దీక్షతో సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్టవంతం చేసుకోవాలనే పట్టుదలతో ప్రతినిధులు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళేరు.



విజ్ఞప్తి పత్రానికి జవాబు చెప్తున్న విద్యామంత్రి

---

**వియ్యంపేట సమితి :** విశాఖ జిల్లా, వియ్యంపేట సమితి యు. టి. యఫ్: అడ్‌హాక్ బాడీకి అధ్యక్షులుగా శ్రీ టి.వి.వి. గోపాలాచార్యులు, కార్యదర్శిగా శ్రీ జి. సత్యనారాయణ ఎన్ని కయ్యారు.

# చెన్నుపాటి భవన నిధికి విరివిగా విరాళాలివ్వండి

## యు. టి. యఫ్. రాష్ట్ర కార్యవర్గం విజ్ఞప్తి

యు. టి. యఫ్. రాష్ట్ర కార్యవర్గ సమావేశం 78 అక్టోబరు 7, 8 తేదీలలో విజయవాడలో శ్రీ కె. నారాయణరావుగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ కె. నారాయణరావుగారు తమ అధ్యక్షోపన్యాసములో, ఉద్యమ వ్యాప్తికి ఏర్పడ్డ అపూర్వ అవకాశాలు. వయోజన విద్యా వ్యాప్తికై చేయవలసిన కృషి, ఆదర్శపాఠశాలల అభివృద్ధి నిరోధక పాత్రలను వివరించారు.

శ్రీ ఎ. వెంకటస్వామి (ప్రధాన కార్యదర్శి) సంఘ కార్యకలాపాల గురించిన నివేదిక ప్రవేశపెడుతూ చలో హైద్రాబాదు కార్యక్రమంలో మూడు వేలమంది ఉపాధ్యాయులు పాల్గొనుట ఉద్యమాల చరిత్రలో అపూర్వమని, అవిధంగా ప్రభుత్వానికి ఉపాధ్యాయులు తమ కోర్కెలు పరిష్కరించమని శక్తివంతంగా చాటి చెప్పారని, దాని ఫలితమే విద్యామంత్రి తదితర అధికారులతో జరిగిన సమన్వయసమావేశమని, పోరాటకార్యక్రమాల ద్వారా దానిని మరింత ముందుకు గొనిపోవాలని, యు టి.యఫ్. అన్నిప్రాంతాల ఉపాధ్యాయులఆదరణ చూరగొని, ఉద్యమం ఉరకలెత్తుతూ ముందుకు పోతున్నదని, 30 వేల సభ్యత్వం అధిగమించే దానికి బాటలు పడ్డాయని, కార్యకర్తలు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేయాలని ఉద్బోధిస్తూ సంఘ జమాఖర్చుల నివేదిక ప్రవేశపెట్టారు.

శ్రీ యం. వెంకటరత్నం(ప్రధాన సంపాదకుడు) ఐక్య ఉపాధ్యాయ పత్రికనివేదిక ప్రవేశపెడుతూ, ఉద్యమవాణిగా పత్రిక ఎలా ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు చూరగొంటున్నదీ, వివిధ శీర్షికలతో ఏ విధంగా దినదిన ప్రవర్ధమానమై ఆంధ్రప్రదేశ్‌లో అగ్రశ్రేణి పత్రికగా రూపొందినదీ కార్టూన్లు, గేయాలు అభిమానుల హర్షామోదాలు ఎలా పొందుతున్నదీ వివరించారు. మరింత మందిని చందాదారులుగా చేర్చి పదివేలకు పైబడాలని విజ్ఞప్తిచేశారు. స్వంత ప్రెస్ పెట్టుకోవలసిన అవసరాన్ని వివరించారు.

జిల్లా రిపోర్టులు ప్రవేశపెడుతూ చర్చలలో శ్రీయుతులు వి. సూర్యనారాయణరాజు, ఎస్. ఆర్. పోలిశెట్టి ఎం. యేసురత్నం, టి. అంజిరెడ్డి డి. రామిరెడ్డి, టి బాలకృష్ణమూర్తి, యం. కోటయ్య, టి. కొండాచారి, ఆర్. పురుషోత్తమరావు పి. సత్యనారాయణ, పి. అమరేశ్వరరావు, యస్. రామకోటేశ్వరరావు యం. రాయన్న ...తరులు పాల్గొనిరి. వారందరు తమతమ జిల్లాలలో యు టి.యఫ్. ...కార్యక్రమాలు చేపట్టి ఎలా విజయాలు సాధిస్తూ పురోగ...ది వివరించారు. కోటాలుమించి సభ్యత్వం చేర్పిస్తామని, ...లు అధిగమిస్తామని అన్నారు. జరిగిన జిల్లామహాసభలు ... జరుగనున్న వాటి గురించి వివరించారు. రాష్ట్ర ...చారు. కార్యదర్శి జవాబు తరువాత నివేదికలు ...ింపబడ్డాయి.

...్కరూ చెన్నుపాటి
...కొలది విరాళాలివ్వండి




# చెన్నుపాటి దశమ వర్థంతి డిశంబరు 9న భవన ప్రవేశం

శ్రీ కె. నారాయణరావు (అధ్యక్షులు) చెన్నుపాటి భవనంకు లక్ష రూపాయలకు అగ్రిమెంటు జరిగిందని, చెన్నుపాటి దశమ వర్ధంతి డిశంబరు 9కి రిజిస్ట్రేషన్ జరిపి భవన ప్రవేశం జరుపాలని, అందుకు ప్రతిప్రాథమిక సభ్యుడు 5 రూపాయలకు తగ్గకుండా విరాళాలను యివ్వాలని, శక్తిగలిగిన ఉపాధ్యాయులు త్యాగాలుచేసి ముందుకు రావాలని, ఉద్యమాభిమానులనుండి భూరివిరాళాలు సేకరించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యవర్గ సభ్యులు ఉత్సాహంతో చర్చలో పాల్గొంటూ తమ చిరకాలవాంఛ నెరవేరుతున్నందులకు ఆనందోత్సాహాలు వెలిబుచ్చారు. అక్కడికక్కడ 2½ వేలు విరాళాలు ప్రకటించారు. తమతమ జిల్లాలనుండి 60 వేలకుపైగా నవంబరునెలలో పంపించెదమని వాగ్దానముచేశారు. డిశంబరు 9 న భవన ప్రవేశం చేయాలని దీక్ష గైకొన్నారు. ఉద్యమ నిర్మాత, ఉపాధ్యాయ బాంధవుడు చెన్నుపాటి మరణించి పది సంవత్సరాలైనా, ఆయనపేర సరైన స్మారకచిహ్నం లేకపోవడం, ఉద్యమాలకు తీరనిలోటని, యు టి. యఫ్. చేపట్టిన యీ పవిత్ర కృషిలో ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని ఉత్సాహపడ్డారు. శక్తికొలది విరాళాలుపంపి సహకరిస్తామన్నారు.

శ్రీ డి. రామిరెడ్డి (కార్యదర్శి) ఇటీవల ప్రభుత్వం నుండి విడుదల అయిన వుత్తర్వులు, వాటి వివరాలు, అమలు పర్చడంలో ఎదురవుతున్న యిబ్బందులు వివరించారు. అలాగే కేకెనోవరు ఉపాధ్యాయులకు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునలులో యిప్పటికి మూడు రిట్స్‌కు స్టే వచ్చి రిటయిరయిన ఉపాధ్యాయులు కూడా కంటిన్యూ అవుతున్న విషయములు వివరించారు.

## పశ్చిమబెంగాల్ వరదబాధితుల్ని తక్షణం ఆదుకోండి

శ్రీ జి. లక్ష్మయ్య (ఉపాధ్యక్షులు) తీర్మానాలుప్రవేశపెట్టారు. పశ్చిమబెంగాల్‌లో 3 సార్లు సంభవించిన వరద ప్రమాదాలలో వందలాదిమంది మరణించి, వేలాది నిర్వాసితులయి పంటలు, పశు నష్టం సంభవించి, ప్రజలు నిలువనీడ లేక దురపిల్లుతున్నారని, జాతికి సంబంధించిన యీ ఘోర విపత్తులో ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయులు శక్తికొలది విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించాలని తీర్మానించారు.

వయోజన విద్యా పాఠశాలలు, గ్రంథాలయాలు నెలకొల్పి శక్తికొలది సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పేకమిటీ తాత్కాలిక రిపోర్టు వెంటనే ప్రకటించాలని, అపరిష్కృత సమస్యలు పరిష్కారానికి పూనుకోవాలని తీర్మానించారు.

# రిటైరైన వారికి గూడ పదివేల సౌకర్యం వర్తింపజేయాలి

## కృష్ణాజిల్లా విద్యా మహాసభల డిమేండ్

కుటుంబ సంక్షేమ పథకం కింద మరణించిన వారికే గాక, రిటైరైన ఉపాధ్యాయులకు గూడ పదివేల సౌకర్యం వర్తింపజేయాలని, ఆ పథకాన్ని ఎయిడెడ్ టీచర్లకు వెంటనే అన్వయింపజేయాలని డిమేండ్ చేస్తూ చల్లపల్లి యస్.ఆర్.వై.యస్ సి జూనియర్ కాలేజీలో చెన్నుపాటినగర్‌లో సెప్టెంబరు 16,17 తేదీలలో శ్రీ యన్. రామకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన యు.టి.యఫ్. కృష్ణాజిల్లా శాఖ ప్రథమ విద్యా, వైజ్ఞానిక మహాసభల్లో తీర్మానింపబడింది.

16వ తేదీ ఉదయం శ్రీ వి. ఆదినారాయణ జాతీయ పతాకాన్ని, శ్రీ యన్. సీతారామాచారి ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభమయ్యాయి.

ప్రారంభ సభకు డా॥ సి. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. సంతాప తీర్మానాలు ఆమోదించిన పిదప ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కె. బాబూ రాజేంద్రప్రసాద్ ప్రతినిధులకు స్వాగతంచెప్తూ భావిపౌరుల రూపురేఖలు దిద్దవలసిన శిల్పులు ఉపాధ్యాయులేనని, విద్యారంగంలో మౌలికమైన మార్పులవసరమని బావిన మనస్తత్వానికి అలవాటుపడినవారు ఆ మార్పుకు సహకరించకపోగా నిత్యం అడ్డుతగుల్తున్నారని, తలిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసికట్టుగా విద్యారంగాభివృద్ధికి పాటుబడాలని ఉద్బోధించారు. రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు సభను ప్రారంభిస్తూ విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాన్ని, దానిని నివారించే పద్ధతుల్ని, ఉపాధ్యాయ ఉద్యమం సాధించిన విజయాల్ని వివరించారు. పిదప శ్రీయుతులు వి. శ్రీరామమూర్తి, వి. ఆదినారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యం. రఘురామయ్యగార్లు సందేశాలిచ్చారు.

మధ్యాహ్నం జరిగిన ప్రతినిధుల సభను శ్రీ మైనేని వెంకటరత్నం ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యేసురత్నం నివేదికను ప్రవేశపెడుతూ సమస్యా పరిష్కారం కోసం చేసిన వివిధ పోరాటాల్ని జిల్లాలోగల ఉద్యమపరిస్థితిని వివరించారు. 16 మంది చర్చల్లో పాల్గొని ఉద్యమాభివృద్ధికి తగు సూచనలుచేసిన పిదప కృషిరిపోర్టు, ఆర్థిక నివేదిక ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

17వ తేదీ ఉదయం వివిధ సమస్యలకు చెందిన తీర్మానాలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి.

**విద్యా గోష్ఠి :** 'విద్య రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో వుండవలసిన ఆవశ్యకత'అనే అంశంపై శ్రీ యం. రఘురామయ్య (ప్రిన్సిపాల్)గారి అధ్యక్షతన విద్యాగోష్ఠి జరిగింది. సర్వశ్రీ కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, యం. వెంకటరత్నం, టి. శ్రీరాములు, గన్నవరం గరల్స్ హైస్కూలు హెడ్మిష్ట్రెస్ శ్రీమతి పి. సీతాంబగార్లు ఆ గోష్ఠిలో పాల్గొన్నారు.

### విద్యామంత్రి వాగ్దానాలు

ఆ సాయంత్రం జరిగిన మహాసభకు శ్రీ కె. నారాయణరావు అధ్యక్షత వహించారు. సభకు వచ్చిన విద్యామంత్రికి జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యన్. రామకోటేశ్వరరావు విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

విద్యామంత్రి ఒక్కొక్క అంశానికి సమాధానాలు చెప్తూ ఉపాధ్యాయ సంక్షేమానికి చెందిన ఆ సూచనలు ప్రశంసాపాత్రంగా ఉన్నాయని, ఏ. జి. ఓ. వెలువడినా అది ఉపాధ్యాయులందరికీ వర్తించేట్టు చూస్తానని వాగ్దానాలు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి, డిప్యూటీ సెక్రటరీ (విద్య) వేదిక నలంకరించి ఉపాధ్యాయుల కోర్కెల్ని సావధానంగా విన్నారు.

అంతకుముందు జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణగారు సందేశమిస్తూ సమితులలో, జిల్లా పరిషత్‌లో ఉపాధ్యాయులెదుర్కొంటున్న విషమ పరిస్థితులు తనకవగతమేనని యు. టి. యఫ్. నమరశీల పోరాటాలద్వారా నీతితో ఉపాధ్యాయులకు సేవ చేస్తున్నదని అభినందన లందించారు.

సభకు జిల్లా నలుమూలలనుండి 300 మంది ప్రతినిధులు సాయంత్ర సభకు వెయ్యిమంది, సెకండరీ రంగానికి చెందిన వంద మంది ప్రతినిధులు, ఇరవైమంది మహిళా ప్రతినిధులు సభల్లో పాల్గొనటం విశేషం. ఆహ్వానసంఘం ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పించింది.

శ్రీ యన్. సీతారామాచారిగారి పర్యవేక్షణలో జరిగిన నూతన కౌన్సిల్‌లో అధ్యక్షులుగా శ్రీ యన్. రామకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు పి. సోమయ్య సూరపనేని సత్యనారాయణ, ఆర్. సుబ్బయ్య, పి.డి. విక్టర్, చెన్నుపాటి సుబ్బారావుగార్లు ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. యేసురత్నం, కార్యదర్శులుగా శ్రీయుతులు జె. సత్యం, జి. వెంకటరత్నం, పి. శ్రీరాములు, సి.హెచ్. వి. రామారావు, ఆర్. వెంకటరత్నంగార్లు మరి 11 మంది కార్యవర్గసభ్యులు, 8 గురు రాష్ట్రకౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఈ మహాసభ జిల్లా ఉద్యమ చరిత్రలో ఓమూల మలుపుగా, సెకండరీ రంగంలో విస్తృత వ్యాప్తికి సాధనంగా విజయాన్ని సాధించింది.

**కల్వకుర్తి సమితిశాఖ:** 17-9-78న శ్రీ జి. లక్ష్మారెడ్డిగారి అధ్యక్షతన సమితి శాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. విష్ణుమూర్తి సమర్పించిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప మ్యూచువల్, రిక్వెస్ట్ బదిలీలు అమలు జరపాలని, 77-88 కంటెన్‌జెన్సీల మంజూరులోని వ్యత్యాసాలను తొలగించాలని, దీర్ఘ కాలంగా పెండింగ్‌లోవున్న శ్రీ డి. సుఖదేవవర్మగారి యస్. జి. టి. ఐ. రీఫిక్సేషన్ వెం... పూర్తిచేయాలని సమావేశం వివిధ తీర్మానాలు చేసింది.

**రాయబారాలు :** 25-9-78 న దీర్ఘ కాల అప... సమస్యలపై సంఘం తరపున డి డి ఓ గారితో చర్చిం... కాని వారు సమస్యా పరిష్కారం యెడ నిర్లక్ష... చారు. కాన భవిష్యత్ పోరాట కార్యక్రమం... 1-10-78న సబ్‌కమిటీ సమావేశం జరిగింది.

పై రాయబారంలో యు.టి.యఫ్. ... రెడ్డి, టి. రామకృష్ణారెడ్డి, అలీఅహమ్మద్ ... పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో యు. టి. యఫ్. విస్తృత వ్యాప్తి

జిల్లావ్యాప్త ఉపాధ్యాయకార్యకర్తల సమావేశం 24-9-78న నవీపేటలో శ్రీ వై. లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీ పి. అమరేశ్వరరావు జిల్లాలో యు. టి. యఫ్. వ్యాప్తికి చెందిన కృషి వివేశిక సభ ముందుంచారు. రాష్ట్రశాఖ తరపున శ్రీ జి లక్ష్మయ్య హాజరై సంఘ ఆశయాలను, కార్యక్రమాలను వివరించారు. చర్చల పిదప జిల్లాలో ఉద్యమ విస్తృతవ్యాప్తికి అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయుట అవసరమని సభ్యులంతా అభిప్రాయ పడ్డారు. తదను గుణంగా జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలతో యీ క్రింది అడ్‌హాక్ బాడీ ఏకగ్రీవంగా ఎన్నుకోవబడింది.

శ్రీ పి. అమరేశ్వరరావు (కన్వీనర్) సర్వశ్రీ బి. బాలయ్య, యం.ఎ. సత్తార్, ఆర్. నరసారెడ్డి, వై. లక్ష్మినారాయణ, యం. యాదయ్య, సి. హెచ్. పట్టాభిరామయ్య, ఎ. భాస్కర్‌రెడ్డి, లింబాద్రి స్వామిగార్లు ఆ కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కామారెడ్డి, ఆర్మూర్, భీంగల్, బన్స్వాడ, ఎల్లారెడ్డి, మద్నూరు సమితుల నుండి ఒక్కొక్కరిని నదరు కమిటీలోకి తీసు కొవటానికి అడహాక్‌బాడీకి అధికార మివ్వబడింది.

**నవీపేట ప్రాంతీయ సమావేశం :** ఆ సాయంత్రం శ్రీ జి. బాబూరావు అధ్యక్షతన ప్రాంతీయ ఉపాధ్యాయుల సమా వేశం జరిగింది. దానికి 35 మంది హాజరయ్యారు. శ్రీ జి.లక్ష్మయ్య సంఘాశయాల్ని, నిబంధనావళిని వివరించి వివిధ సందర్భాలలో యు.టి యఫ్ సాగించిన పోరాటాలు-సాధించిన విజయాలు సభ్యు లకు విశదపరిచారు. శ్రీ పి. అమరేశ్వరరావు జిల్లా ఉద్యమ చరి త్రలో నవీపేట సమావేశం ప్రత్యేక ప్రాధాన్యత గలదని, దానిని జయప్రదం చేయటానికి కృషిచేసిన శ్రీ భాస్కరరెడ్డికి, ఇతర కార్య కర్తలకు అభివందనలు తెల్పారు. చర్చల పిదప సమావేశానికి వచ్చిన వారందరు సంఘ సభ్యత్వం స్వీకరింపగలమని ప్రకటించారు.

శ్రీ పి. అమరేశ్వరరావుగారి అధ్యక్షన వివిధ ప్రాంతాల్లో యీక్రింది అడ్‌హాక్‌బాడీలు ఎన్నికయ్యాయి.

**నిజామాబాద్ పట్టణ శాఖ:** 15-9-78 న జరిగిన సమావేశంలో శ్రీ డి. లింబాద్రిస్వామి (కన్వీనర్). సర్వశ్రీ వి. జ్ఞానప్రకాశం. వెంకటేశం, జి. భూషయ్య, బి. బాలాజీ, ఖాలిద్ బిన్ అలీ, కె. మల్లారెడ్డి, బి. జీవన్, వెంకటేశ్వరయ్య, పి. యల్. మోహన్, సర్వర్ అలి, నాగయ్య, ముత్తారెడ్డిగార్లు కమిటీగా ఎన్నికయ్యారు.

**నిజామాబాద్ సమితిశాఖ :** 17-9-78 న జరిగిన సమావేశంలో శ్రీ ఎ. భాస్కరరెడ్డి (కన్వీనరు), సర్వశ్రీ యం. లక్ష్మన్, యూసిఫ్‌పాషా, చౌడారెడ్డిగార్లు సభ్యులుగా ఎన్నికయ్యారు.

**బోధన్ పట్టణశాఖ :** శ్రీ ఎం.ఎ సత్తార్(కన్వీనరు), సర్వశ్రీ నజీరుద్దీన్, పి. వి. నారాయణ, శ్రీమతి చంద్రలీలగార్లతో 18-9-78న కమిటీ ఎన్నికయింది.

**బోధన్ సమితిశాఖ :** 26-9-78 న శ్రీ ఆర్. నరసా రెడ్డి (కన్వీనర్), సర్వశ్రీ వి. అర్జునరావు, యస్. విజయకుమార్, వి. వి. ప్రసాద్, కె. బి. ప్రసాద్, కె. బి. కోటేశ్వరరావుగార్లతో కమిటీ ఏర్పడింది.

**దోమకొండ సమితిశాఖ :** 23-9-78 న శ్రీ వై. లక్ష్మినారాయణ (కన్వీనర్), సర్వశ్రీ యం. వెంకటరెడ్డి, పి. బాలయ్య, కె. రామచంద్రం, అహమ్మద్ పాషా, దేశికాచారి, వి. దయాకర్, యం. కృష్ణయ్య, యం. నారాయణరెడ్డి, బి. సూర్యా రావు, శ్రీమతి డి. యం. అనలకుమారి గార్లతో కమిటీ ఏర్పడింది.

## నాగార్జునసాగర్ ప్రాంతీయ సమావేశం

నల్గొండజిల్లా నాగార్జునసాగర్ ఉపాధ్యాయుల ప్రాంతీయ సమావేశం జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షన జరిగింది. వివిధ ప్రాంతాలనుండి దాదాపు 60 మంది కార్యకర్తలు హాజరయ్యారు. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు సమావేశానికి హాజరై సంఘం చేపట్టినవివిధకార్యక్రమాల్నిఫలితాల్ని వివరించారు. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు శ్రీ రాంకోటేశ్వరరావు, శ్రీ కొండయ్య, శ్రీ సుబ్బారావుగార్లు జిల్లాలో సంఘ కార్యకలాపాల్ని వివరించారు. శ్రీ యం. మాధవరావు (యం.యల్.సి ) సమాజంలో ఉపాధ్యాయుని పాత్రని గురించి మాట్లాడేరు, రాష్ట్రకార్యదర్శి శ్రీ యం వరహరి వివిధ సమస్యలపై సంఘకృషిని తెలపరిచారు. శ్రీ గన్నూబేగ్ నాగార్జునసాగర్‌లోని టీచర్లు దాదాపు 20 సం ల నుండి సర్వీసు క్రమబద్ధంగాక ఎలా యిబ్బంది పడుతున్నది వివరించారు.

పిదప శ్రీ గన్నూబేగ్ అధ్యక్షులుగా శ్రీ సుధాకరరావు ప్రధాన కార్యదర్శిగా మరి 11 మందితో ప్రాంతీయ కార్యవర్గం ఎన్నుకొన బడింది. తర్వాత పండితుల సర్వీసు క్రమబద్ధం చేయాలని, ఇతర ఉద్యోగులతోపాటు క్వార్టర్లు ఇవ్వాలని, బి యిడి. శిక్షణకు వయో నిబంధన సడలించాలని, జి.పి యఫ్ స్లిప్పులివ్వాలని, హెచ్.ఆర్.ఎ. పెంచాలని వివిధ తీర్మానాలను ఆమోదించారు.

## ప్రకాశంజిల్లా శాఖచే ప్రత్యక్షచర్య నోటీసు

ప్రకాశం జిల్లాలోని ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలపై 77 అక్టోబరు 14 నుండి 17 వరకు డి.యి ఓ. ఆఫీసు ముందు రిలే నిరాహారదీక్షలు జరిగాయి. అప్పుడు జిల్లా కలెక్టరుగారి జోక్యంతో తాత్కాలికంగా ఆందోళన విరమింపబడింది. నెలరోజుల్లో సమస్యలు పరిష్కారం కాగలవని డి. యి. ఓ. గారు అప్పుడు హామీకూడా యిచ్చారు. ఆ తర్వాత పలుమార్లు విజ్ఞప్తి పత్రాలు సమర్పించినా గడువులు నిర్ణయించి కళ్ళనీళ్ళు తుడవటంతప్ప యీ సంవత్సర కాలంలో ఒక్క సమస్యకూడా పరిష్కారం కాలేదు.

